

మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట

వార్త


## విద్యారంగ అభివృద్ధే ప్రభుత్వం లక్ష్యం

**-మాజీ మున్సిపల్ చైర్మన్ గాడిపల్లి భాస్కర్**

**గజ్వేల్, అక్టోబరు 9 (ప్రభాతవార్త):** పదేళ్లుగా ఎదురుచూస్తున్న నిరుద్యోగ యువతకు ఉపాధ్యాయ కొలువులు వారి జీవితాల్లో కొత్త వెలుగు నింపుతుందని గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్, గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వంటేరు నరేందర్‌రెడ్డి, వైస్ చైర్మన్ సర్దార్‌ఖాన్ పేర్కొన్నారు. సిఎం రేవంత్‌రెడ్డి చేతులమీదుగా ఉద్యోగ సర్టిఫికెట్లు పొందడానికి బుధవారం నూతన ఉపాధ్యాయ అభ్యర్థులు గజ్వేల్ ఐఓసి కార్యాలయం నుండి హైద్రాబాద్‌లోని ఎల్‌బి స్టేడియానికి బయలుదేరగా వారిని కలిసి అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో గౌరవప్రదమైన వృత్తి ఏదైనా ఉన్నది అంటే అది ఉపాధ్యాయ వృత్తి అని, దానిని మీరు చేపట్టబోతున్నారని, సమాజాన్ని మంచిగా తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులది అన్నారు. విద్యార్థులు సమాజానికి ఉపయోగపడేలా తయారుచేయాల్సిన గురుతర బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ ప్రధాన కార్యదర్శి నక్క రాములుగౌడ్, మాజీ సర్పంచ్ సుకేందర్‌రెడ్డి, డిసిసిబి మాజీ డైరెక్టర్ కుంట్ల లక్ష్మారెడ్డి, అశోక్‌రెడ్డి, డప్పు గణేష్, గుంటుకు బిక్షపతి, సురేష్, జగన్ పాల్గొన్నారు.

## తప్పుడు వాగ్దానాలతో గద్దెనెక్కిన కాంగ్రెస్

**-ములుగు మాజీ ఎంపిపి లావణ్య అంజన్‌గౌడ్**

**ములుగు, అక్టోబరు 9 (ప్రభాతవార్త):**

తప్పుడు వాగ్దానాలతో గత సంవత్సరం అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటివరకు ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలు, బతుకమ్మ చీరలు, 4వేల పెన్షన్, మహిళలకు ఇస్తానన్న రూ.2500 ఏమయ్యాయని ములుగు మాజీ ఎంపిపి అధ్యక్షురాలు లావణ్య అంజన్‌గౌడ్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. బుధవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ బిఆర్ఎస్ హయాంలో బతుకమ్మ పండుగ ప్రారంభం కాగానే చీరలు పంపిణీ చేసేదని కానీ ఈ ప్రభుత్వంలో ఇప్పటి వరకు ఆ ఊసెత్తడంలేదని, ఇది మహిళలను తెలంగాణ ప్రజలను మోసం చేయడం కాదా అన్నారు. తప్పుడు వాగ్దానాలతో ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన మీరు ప్రజలకు చేసింది ఏమీ లేదన్నారు. ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్‌కు స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెబుతారని అన్నారు.



2 కె రన్‌లో పాల్గొన్న మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

## 2కె రన్‌ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్

**సంగారెడ్డి బ్యూరో, అక్టోబరు 9 ప్రభాతవార్త:** బతుకమ్మ ఉత్సవాల్లో భాగంగా యువజన క్రీడల నిర్వహణ శాఖ ఆధ్వర్యంలో 2 కే రన్ విజయవంతంగా నిర్వహించడం జరిగిందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. బుధవారం యువజన క్రీడల నిర్వహణ శాఖ ఆధ్వర్యంలో మెదక్ పట్టణంలోని స్టేడియం చౌరస్తా నుండి రాందాస్ చౌరస్తా వరకు 2 కే రన్ నిర్వహణ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ముఖ్య అతిథిగా హాజరై 2 కే రన్ కార్యక్రమాన్ని జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లాలోని క్రీడాకారులు, యువత పాల్గొని ఉత్సాహభరితమైన వాతావరణంలో ఈ కార్యక్రమం కొనసాగింది. ఈ సందర్భంగా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలను భావితరాలకు చాటి చెప్పే విధంగా జిల్లాలోని ప్రతి మండలంలో, ప్రతి గ్రామంలో బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించుకుంటున్నారని, ఈ సంబరాల్లో భాగంగానే ప్రభుత్వ ఆదేశాల మేరకు 2 కే రన్ కార్యక్రమాన్ని పెద్దఎత్తున చేపట్టామని చెప్పారు. జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీల్లో పిల్లలకు వ్యాస రచన, క్రీడాపోటీలు నిర్వహించి ప్రతిభ కనబరిచినవారికి బహుమతులు అందిస్తున్నట్లు చెప్పారు. తెలంగాణలో అతిపెద్ద పండుగ బతుకమ్మ పండుగ అని, దసరా పండుగను తెలంగాణ ఆడబిడ్డలు పెద్దఎత్తున జరుపుకుంటారని, ఆ సంస్కృతిని మనం ఇంకా కొనసాగించే విధంగా ప్రచారం కల్పించే విధంగా పకడ్బంధీగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. మహిళలకు, బాలికలకు ఎంతో ప్రాముఖ్యతనిస్తూ సంస్కృతి సంప్రదాయాలను ప్రపంచవ్యాప్తంగా చాటిచెప్పడానికి ప్రభుత్వ ఆదేశాల ప్రకారం కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. తెలంగాణ ఆడబిడ్డలందరికీ బతుకమ్మ, దసరా శుభాకాంక్షలు తెలిపారు. కలెక్టరేట్‌లో పెద్దఎత్తున బతుకమ్మ సంబరాలు జరుపుకుంటున్నామని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడల నిర్వహణ అధికారి వై.దామోదర్ రెడ్డి, జిల్లా పౌర సంబంధాల అధికారి కె.రామచంద్రరాజు, ఇతర క్రీడాకారులు, క్రీడాకారిణులు, పోలీస్‌యంత్రాంగం తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయండి

**-సిఎంకు వినతి పత్రం అందచేసిన ఎమ్మెల్యే సంజీవరెడ్డి**



అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని సిఎంకు వినతి పత్రం అందచేస్తున్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి

**నారాయణఖేడ్ టౌన్, అక్టోబరు 9, ప్రభాతవార్త:** ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్, నియోజకవర్గంలో అభివృద్ధి పనులకు నిధులు కేటాయించాలని ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బుధవారం ఉప ముఖ్యంత్రి భట్టి విక్రమార్కతో కలిసి వినతి పత్రం అందచేశారు. బుధవారం సిఎంను హైదరాబాద్‌లో కలుసుకుని శాలువాతో సత్కరించి మెమోరండాను అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ మొదటి విడతలో నియోజకవర్గానికి ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్‌ని మంజూరు చేయాలని వినతి చేయగా సిఎం సానుకూలంగా స్పందించారన్నారు. నియోజకవర్గంలో అభివృద్ధి పనులు చేపట్లేందుకు నిధులు మంజూరు చేయాలని కోరినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. కార్యక్రమంలో తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు, దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

### మూఢ నమ్మకాలపై ప్రజలను చైతన్య పరచాలి

**-ఎస్పీకి డిబిఎఫ్ జిల్లా కార్యదర్శి దయాసాగర్ వినతి**

**మెదక్ మున్సిపాలిటీ, అక్టోబరు 9 ప్రభాతవార్త:** మంత్రాలు, చేతబడులు, మూఢ నమ్మకాలకు వ్యతిరేకంగా ప్రజలను చైతన్య పరచాలని జిల్లా ఎస్పీకి దళిత బహుజన ఫ్రంట్(డీబీఎఫ్) జిల్లా కార్యదర్శి హన్మకొండ దయాసాగర్ విజ్ఞప్తి చేశారు. బుధవారం జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్‌రెడ్డిని తన కార్యాలయంలో డీబీఎఫ్ జిల్లా కార్యదర్శి హన్మకొండ దయాసాగర్ కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా దయాసాగర్ మాట్లాడుతూ ఇటీవల కాట్రియాల్ గ్రామంలో మంత్రాలు, చేతబడి, మూఢ నమ్మకాల పేరుతో దళిత మహిళ ద్యాగల ముత్తవ్వను సజీవ దహనం చేసిన వారిపై చట్టపరంగా కఠినంగా శిక్షించాలని కోరారు. మూఢ నమ్మకాల నిర్మూలన చట్ట సాధన కమిటీ ఆధ్వర్యంలో మంత్రాలు చేతబడులు, మూఢ నమ్మకాలపై వైజ్ఞానిక సాంస్కృతిక కార్యక్రమాలతో ప్రచారం నిర్వహిస్తామని ఎస్పీకి వివరించగా దసరా తరువాత 50 గ్రామాలలో చైతన్య కార్యక్రమాలు నిర్వహిద్దామని హామీ ఇచ్చారని హన్మకొండ దయాసాగర్ తెలిపారు. శాస్త్ర సాంకేతిక రంగాలు అభివృద్ధి చెందుతుంటే సమాజం మూఢత్వంలో మునిగిపోతు తోటి వారిని బలి తీసుకోవడం ఆటవికం అమానుషమన్నారు.

## సంగారెడ్డి కలెక్టరేట్‌లో బతుకమ్మ సంబరాలు

**సంగారెడ్డి బ్యూరో అక్టోబరు 9,ప్రభాతవార్త:** సంగారెడ్డి కలెక్టరేట్‌లో బుదవారం బతుకమ్మ సంబరాలను నిర్వహించారు. ఈ కార్యాక్రమానికి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. వివిధ ప్రభుత్వశాఖలలోని మహిళా ఉద్యోగినిలు సంబరాలలో పాల్గొని కలెక్టర్‌తో కలిసి బతుకమ్మ పాటలు పాడుతూ,సంబరాలు జరుపుకున్నారు. సంప్రదాయ బద్దంగా పేర్చిన బతుకమ్మను ఎత్తుకున్న కలెక్టర్ కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షనగా నిలిచారు.బతుకమ్మ పాటలతో కలెక్టర్ ఆవరణలో పండుగ వాతవరణం కనిపించింది.



బతుకమ్మ సంబరాలలో పాల్గోన్న కలెక్టర్ క్రాంతి వల్లూరి

# అభివృద్ధి పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్

**జిల్లా కలెక్టర్ మను చౌదరి**

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :**

జిల్లా కేంద్రంలోని వివిధ ప్రాంతాల్లో పర్యటించి పలు అభివృద్ధి పనులను జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి బుధవారం పరిశీలించారు. సిద్దిపేట అర్బన్ మండలంలోని మిట్టపల్లి గ్రామంలో నిర్మించిన జిల్లా సమాఖ్య భవనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మనుచౌదరి మాట్లాడుతూ సకల సౌకర్యాలతో నిర్మించిన భవనంలో మహిళల అభివృద్ధికి అవసరమైన శిక్షణలు,సమావేశాలు నిర్వహించేందుకు అనుకూలంగా ఉందన్నారు. భవనంలో ఫర్నిచర్‌ను ఏర్పాటు చేయడంతోపాటు స్వయం సహాయక సంఘాల్లోని మహిళలకు కంప్యూటర్, టైలరింగ్, ఎంబ్రాయిడింగ్, మగ్గం వర్క్ తదితర పనులలో శిక్షణ ఇప్పించాలని మహిళా సంఘాల సమావేశాలు నిర్వహించుకోవాలని డిఆర్‌డిఎ పిడిని అదేశించారు. ప్రభుత్వం వృద్దాశ్రమం కోసం నిర్మించిన భవనం పరిశీలించి వెంటనే వినియోగంలోకి తేవాలన్నారు. నర్సాపూర్ డబుల్ బెడ్ రూం కాలనీలో కెసిఆర్ నగర్‌లో ఎల్అండ్‌టి వారు నిర్వహిస్తున్న స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌ను పరిశీలించారు. నైపుణ్య శిక్షణ కోసం విద్యార్థులు వచ్చేలా రాష్ట్ర వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సెంటర్ ప్రిన్సిపాల్ అల్లర్ స్వామికి సూచించారు. ఎన్సాన్‌పల్లిలో నిర్మిస్తున్న జిల్లా జైలు నిర్మాణం పనులను కలెక్టర్ పరిశీలించారు. పనుల్లో నాణ్యత లోపించకుండా చూడాలన్నారు. ఆయన వెంట జైలు సూపరింటెండెంట్ దశరథం, సిద్దిపేట అర్బన్ తహశీల్దార్ సలీం ఉన్నారు.



అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ మను చౌదరి



గెలుపొందిన క్రీడాకారులకు ట్రోఫీని అందజేస్తున్న ఎమ్మెల్యే సునీతారెడ్డి

## గ్రామంలో క్రీడలు అవసరం : ఎమ్మెల్యే

**కొల్చారం, అక్టోబరు 9 ప్రభాతవార్త:** గ్రామాల్లో క్రీడలు చాలా అవసరమని, యువతను సంఘటితం చేసి వారిలో దాగివున్న నైపుణ్యాన్ని వెలికి తీసి స్నేహ భావాన్ని పెంపొందించడానికి క్రీడలు ఎంతో దోహదపడతాయని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతారెడ్డి అన్నారు. బుధవారం కొల్చారం మండలం కోనాపూర్ గ్రామంలో బిఆర్ఎస్ యువత విభాగం అధ్యక్షులు కోనాపూర్ సంతోష్‌రావు, సొసైటీ డైరెక్టర్ మోత్కు మల్లేశం సౌజన్యంతో సీజన్-3 కబడ్డీ పోటీలు నిర్వహించారు. ముగింపు కార్యక్రమానికి నర్సాపూర్ ఎమ్మెల్యే సునితా రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పోటీలో విజేతగా గెలుపొందిన రాజు జట్టు 12 వేల రూపాయల నగదు పారితోషకంతో పాటు ట్రోఫీని అందజేశారు. అలాగే ద్వితీయ స్థానంలో గెలుపొందిన భూపాల్ జట్టుకు 6 వేల రూపాయల నగదు పారితోషకం ట్రోఫీని సునీతారెడ్డి అందజేశారు. అంతకంటే ముందు టాస్ వేసి క్రీడలను ప్రారంభించారు. అనంతరం సంతోష్ రావు, సునితా రెడ్డి క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రాంపల్లి గౌరీశంకర్ గుప్తా, డీసీఎంఎస్ మాజీ వైస్ చైర్మన్ గల్వ ఇంద్రసేనా రెడ్డి, మాజీ ఎంపీపీ మంజుల కాశీనాథ్, మాజీ సర్పంచుల ఫోరం అధ్యక్షులు, మాజీ సర్పంచి విష్ణువర్ధన్‌రెడ్డి, మాజీ సర్పంచులు వెంకటేశం, కన్నారం రమేష్, రంగంపేట సొసైటీ వైస్ చైర్మన్ మోత్కు మల్లేశం, బీఆర్ఎస్ పార్టీ మండల యువత అధ్యక్షులు కోనాపూర్ సంతోష్ రావు, బీఆర్ఎస్ నాయకులు ముత్యంగారి సంతోష్ కుమార్, సోమ నర్సింలు, పుల్లబోయిన మల్లేష్, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నవంబర్ 8 నుంచి సిఎం రేవంత్‌రెడ్డి క్రికెట్ టోర్నీ

**కాంగ్రెస్ నాయకులు, న్యాయవాది శ్రీనివాస్‌రెడ్డి**

**సిద్దిపేట అర్బన్, అక్టోబరు 9, ప్రభాతవార్త :** సిఎం రేవంత్‌రెడ్డి జన్మదినం సందర్భంగా సిద్దిపేట జిల్లా కేంద్రంలోని మిని స్టేడియంలో నవంబర్ 8 నుంచి సీఎం రేవంత్‌రెడ్డి క్రికెట్ టోర్నీ నిర్వహించడం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ నాయకులు, హైకోర్టు న్యాయవాది గడ్డం శ్రీనివాస్‌రెడ్డి బుధవారం తెలిపారు. టోర్నీలో గెలుపొందిన విజేతకు రూ.2 లక్షలు, రన్నరప్‌కు లక్ష, మ్యాన్ అఫ్ ది సిరీస్‌కు రూ.50 వేలు, అత్యధిక వికెట్లు తీసిన వారికి రూ.25 వేల నగదు అందించడం జరుగుతుందన్నారు. రాష్ట్ర, జిల్లా కాంగ్రెస్, నియోజకవర్గా నాయకుల మద్దతు టోర్నీ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఆసక్తిగల ఉత్సాహవంతులైన యువకులు టోర్నీలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

### మేలైన యాజమాన్య పద్ధతులతో నష్టం తగ్గించుకోవచ్చు

**సిద్దిపేట అర్బన్, అక్టోబరు 9, ప్రభాతవార్త:** మేలైన యాజమాన్య పద్ధతులు పాటించడం ద్వారా నష్టాన్ని తగ్గించుకొని వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చుకోవచ్చని సిద్దిపేట అర్బన్ మండల వ్యవసాయ అధికారి శ్రీనాథ్ అన్నారు. బుధవారం సిద్దిపేట మున్సిపల్ పరిధిలోని గాడిచర్లపల్లిలో పత్తి, వరి పంటలను పరిశీలించి రైతులతో మాట్లాడారు. విత్తనాల ఎంపిక, ఎరువుల వినియోగం, పురుగుమందుల వాడకంలో వ్యవసాయ అధికారులు అందించే సలహాలు, సూచనలు పాటించాలన్నారు. తక్కువఖర్చుతో ఎక్కువ పంట దిగుబడి సాధించి అర్థికంగా బలోపేతం కావాలన్నారు. ఏఈవో శ్రీకాంత్ పాల్గొన్నారు.



వాలీబాల్ టోర్నమెంట్‌ను ప్రారంభిస్తున్న ఎస్ఐ దామోదర్

## పోలీసుల ఆధ్వర్యంలో వాలీబాల్ టోర్నమెంట్

**మర్కుక్, అక్టోబరు 9 (ప్రభాతవార్త):** మర్కుక్ మండల పోలీసులు, ఎర్రవల్లి స్పోర్ట్స్ యూత్ సంయుక్తంగా బుధవారం ఎర్రవల్లిలోని ప్రభుత్వ పాఠశాల మైదానంలో మండలస్థాయి వాలీబాల్ టోర్నమెంట్‌ను ఎస్ఐ దామోదర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఎస్ఐ దామోదర్ మాట్లాడుతూ యువత చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని సూచించారు. ప్రస్తుతం సమాజంలో యువత ఎక్కువగా మాదక ద్రవ్యాలకు అలవాటుపడి విలువైన జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారని, అలాగే ఆన్‌లైన్ గేమ్స్‌తో డబ్బును పోగొట్టుకుంటూ తల్లిదండ్రులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని తెలిపారు. ఇలాంటి వాటికి యువత దూరంగా ఉండాలనే ఉద్దేశ్యంతో క్రీడా పోటీలను నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు. క్రీడలతో స్నేహభావం పెరుగుతుందని, చెడుదారిలో వెళ్లకుండా ఉంటారన్నారు. మండల స్థాయిలో నిర్వహించిన వాలీబాల్ టోర్నమెంట్‌లో మండలంలోని పది జట్లు పాల్గొన్నాయని పేర్కొన్నారు. ఈ పోటీల్లో గెలుపొందిన వారికి నగదు బహుమతితోపాటు ప్రశంసాపత్రాలు అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ వైస్ చైర్మన్ బాలరాజు, మాజీ ఎంపిటిసి ధనలక్ష్మి కృష్ణ, గ్రామ నాయకులు సత్యం, క్రీడాకారులు పాల్గొన్నారు.

## వైభవంగా మూలా నక్షత్ర విశేష పూజలు

**-స్వర్ణ కిరీటంతో దర్శనమిచ్చిన అమ్మవారు**

**-క్షేత్రాన్ని దర్శించుకున్న పుష్పగిరి, శ్రీగురు మదనానంద పీఠాధిపతులు**

**వర్గల్, అక్టోబరు 9 (ప్రభాతవార్త):**

ప్రసిద్ధ వర్గల్ శ్రీ విద్యా సరస్వతి శరన్నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా బుధవారం మూల నక్షత్ర మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. తెల్లవారుజామున వేదమూర్తులైన బ్రాహ్మణోత్తముల మంత్రోశ్చరణల మధ్య ఆలయ వ్యవస్థాపక చైర్మన్, బ్రహ్మశ్రీ యాయవరం చంద్రశేఖరశర్మ సిద్ధాంతి మూల నక్షత్ర విశేష పూజలకు అంకురార్పన చేశారు. ఈ సందర్భంగా అమ్మవారికి పుష్పగిరి పీఠాధిపతి శ్రీ నృసింహభారతి స్వామీజీ మహాభిషేకము, విశేష పంచామృతాభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం లక్ష పుష్పార్చన, చండీ హోమం, పుస్తక స్వరూపిణి సరస్వతి పూజ, చతుశష్ట్యుపచార పూజలు, సప్తశతి పారాయణం, మూలమంత్ర హవనము తదితర కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. అమ్మవారి జన్మ నక్షత్రమైన మూల నక్షత్రం సందర్భంగా శ్రీ విద్యాసరస్వతి మాత స్వర్ణ కిరీటంతో భక్తులకు దివ్యదర్శనం కల్పించారు. ఉదయం నుండి సాయంత్రం వరకు భక్తుల రద్దీ కొనసాగగా, భక్తులు తమ పిల్లలకు అక్షర స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో పుష్పగిరి పీఠాధిపతి శ్రీ విద్యాశంకర నృసింహ భారతి స్వామి, శ్రీ గురుమదనానంద పీఠాధిపతి మాధవానంద సరస్వతి స్వామి, మిషన్ భగీరథ ఈఎన్‌సి చంద్రమౌళి, ఎఫ్‌డిసి మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి తదితరులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించగా వారిని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. అలాగే వేలాదిగా తరలివచ్చిన భక్తులకు నిర్వాహకులు తీర్థ ప్రసాదాలతో పాటు మహా ప్రసాదం అందజేశారు.

# సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ

**మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

**సంగారెడ్డి బ్యూరో, అక్టోబరు 9 ప్రభాతవార్త:**

తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ అని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. బుధవారం సమీకృత కలెక్టరేట్‌లో నిర్వహించిన బతుకమ్మ వేడుకలలో జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఆర్డీవో రమాదేవి, డీడబ్ల్యూవో బ్రహ్మాజీ, మెప్మా పీడీ ఇందిరా, డీసీఓ కరుణ, అడిషనల్ డీఆర్డీవో సరస్వతి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ శ్రీరామ్, డీఆర్‌డీవో పీడీ శ్రీనివాసరావు, జెడ్పీ సీఈవో ఎల్లయ్య, టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు నరేందర్, కార్యదర్శి రాజ్‌కుమార్ సంబంధిత అధికారులు, జిల్లాలోని తెలంగాణ మహిళా సంక్షేమం సంఘం సభ్యులతో కలిసి పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి బతుకమ్మ వేడుకలను ప్రారంభించారు. గంటపాటు మహిళలు పెద్దఎత్తున బతుకమ్మ ఆడిపాడి సందడిచేశారు. ఈ సందర్భంగా పలు శాఖల మహిళా ఉద్యోగులు తయారు చేసిన బతుకమ్మలతో జిల్లా కలెక్టర్ కార్యాలయ ప్రాంగణం సందడి వాతావరణం నెలకొంది. ఉద్యాన, పట్టు పరిశ్రమ వాఖ, పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ మెప్మా ఇందిరా మహిళా శక్తి మెదక్, జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ వంటకాల ప్రదర్శన, జిల్లా పర్యాటక శాఖ పర్యాటక ప్రదేశాల స్టాల్లను కలెక్టర్ పరిశీలించారు. ఈ బతుకమ్మ ఉత్సవాలను ఉద్దేశించి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బతుకమ్మ పండుగ ఎంతో ఘనమైన పండుగ అని, ఈ పండుగ మన తెలంగాణకు గర్వకారణంగా నిలుస్తుందన్నారు. తొమ్మిది రోజుల పాటు ఆడబిడ్డలు అందరూ కలిసి తీరొక్క పూలను బతుకమ్మలుగా పేర్చి ఆడుకునే గొప్ప పండుగ అని అన్నారు. బతుకమ్మ పండుగ మన సంస్కృతికి అద్దం పడుతుందని, బతుకమ్మ పండుగను అందరూ సంతోషంగా జరుపుకోవాలని తెలిపారు. ప్రకృతిని ప్రేమించే గొప్పపండుగ బతుకమ్మ అని, ఇలాంటి సంస్కృతి మన తెలంగాణ లోని ఉందని తెలిపారు. మన పండుగ సంస్కృతి, సంప్రదాయానికి ప్రతీక అని, ఆడపడచుల ఔన్నత్యానికి సూచిక అని తెలిపారు. ఆడపడుచులు బతుకమ్మ పండుగను ఆనందంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం డీఆర్‌డీవో బతుకమ్మకు మొదటి బహుమతి, మెప్మా డిపార్ట్‌మెంట్ బతుకమ్మకు ద్వితీయ బహుమతి, మహిళా శిశు సంక్షేమ శాఖకు తృతీయ బహుమతిని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అందించారు.



బతుకమ్మ ఉత్సవాల్లో పాల్గొన్న కలెక్టరనరాహుల్ రాజ్

## సద్దుల బతుకమ్మ పర్వదిన శుభాకాంక్షలు

**మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్‌రావు**

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :**

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకైనా బతుకమ్మ పండుగను జిల్లా ప్రజలందరూ సంతోషంగా జరుపుకోవాలని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు కోరారు. బుధవారం ఆయన మాట్లాడుతూ బతుకమ్మ పండుగ సందర్భంగా జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. దేశంలోనే పూలను పూజించి,ప్రకృతిని ప్రేమించే గొప్ప పండుగ బతుకమ్మ అని అలాంటి సంస్కృతి తెలంగాణ ఉందన్నారు. మహిళలను గౌరవిస్తూ వారి ఔన్నత్యాన్ని చాటి చెప్పే గొప్ప పండుగ బతుకమ్మ అన్నారు. 9 రోజుల పాటు తిరొక్క పూలతో..ప్రతి రోజు వేడుకగా అడపడుచులు జరుపుకున్న గొప్ప పండగ అని చివరి రోజు సద్దుల బతుక్మ పెద్ద పండగ అన్ని చివరి రోజు సద్దుల బతుకమ్మ పెద్ద బతుకమ్మగా జరుపుకుంటారన తెలిపారు. బిఆర్ఎస్ సర్కారు బతుకమ్మ పండుగను అధికారికంగా నిర్వహిస్తూ రాష్ట్ర పండుగగా గుర్తించిందన్నారు. ప్రజలందరూ బతుకమ్మ వేడుకలను సంతోషంగా జరుపుకోవాలన్నారు.

**సద్దుల బతుకమ్మ సంతోషంగా జరుపుకోవాలి : హరికృష్ణ**

తెలంగాణ పల్లె పల్లెలో ఆట పాటలతో సంస్కృతి సంప్రదాయాలతో బతుకమ్మ పండగ సంతోషంగా జరుపుకోవాలని సిద్దిపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పూజల హరికృష్ణ కోరారు. బుధవారం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ సర్కారు మహిళలకు పెద్ద పీట వేస్తుందన్నారు. మహిళలు బతుకమ్మ పండుగను అత్యంత సంతోషంగా జరుపుకోవాలన్నారు.

## సమస్యల పరిష్కారానికి బలమైన ఉద్యమాలు నిర్మిద్దాం

**సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లారెడ్డి**



పార్టీ జెండాను ఆవిష్కరిస్తున్న దృశ్యం

**కొమురవెల్లి, అక్టోబరు 9, ప్రభాతవార్త :** ప్రజా సమస్యల పరిష్కారానికి బలమైన ఉద్యమాలు నిర్మించాల్సిన అవసరం ఎంతైనా ఉందని సీపీఎం జిల్లా కార్యదర్శి అముదాల మల్లారెడ్డి అన్నారు. మండల పరిధిలోని ఐనాపూర్‌లో బుధవారం సీపీఎం పార్టీ శాఖ మహాసభ సందర్భంగా ఆయన పార్టీ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. గ్రామంలో నెలకొన్న సమస్యల సాధన కోసం నిరంతరం పోరాటం చేయాలన్నారు. ఐనాపూర్‌లో విద్యుత్ సబ్ స్టేషన్ ఏర్పాటు చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలన్నారు. పార్టీలకు అతీతంగా ఇందిరమ్మ కమిటీలను వేయాలన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు శశిధర్, సత్తిరెడ్డి, రవీందర్, రాజు, యాదయ్య, ఇస్తారి, చంద్రయ్య, పోచయ్య, నవనిత, అంజలి, శ్రీనివాస్, రవి, నర్సింహులు, బాల్‌నర్సయ్య, కృష్ణ, రవి, కనకయ్య, శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

## సుపరిపాలనకు పట్టం కట్టిన హర్యాన ప్రజలు

**బిజెపి ఎస్సీ మోర్చ రాష్ట్ర అధికార ప్రతినిధి శంకర్‌బాబు**

**హుస్నాబాద్ రూరల్, అక్టోబరు 9, ప్రభాతవార్త :** హరియాణా ప్రజలు సుపరిపాలనకు పట్టం కట్టారని భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చ రాష్ట్ర అధికార ప్రతినిధి బత్తుల శంకర్‌బాబు అన్నారు. హరియాణా అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి విజయం సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ దేశంలో ప్రధానీ మోడీ ప్రభంజనం కొనసాగుతుందని మరోసారి రుజువైందన్నారు. దానికి సాక్ష్యమే హరియాణా ఎన్నికల ఫలితాలు అన్నారు. హరియాణా ప్రజలు ఎగ్జిట్ పోల్స్‌ను అంచనాలను తలకిందులు చేసి బిజెపికి పట్టం కట్టారన్నారు. జమ్మూ కాశ్మీర్‌లో బిజెపి 25.64శాతం ఓట్లు,29 సీట్లతో ఆ రాష్ట్రంలో రెండవ అతిపెద్ద పార్టీగా అవతరించిందన్నారు.ఆర్టికల్ 370,35(ఏ)ను తొలగించిన తార్వత జరిగిన మొదటి ఎన్నికల్లో పెద్ద ఎత్తున ప్రజలు ఓటు హక్కును వినియోగించుకుని ప్రజాస్వామ్యాన్ని కాపాడారన్నారు. జమ్ము కాశ్మీర్‌లో అధికారంలోకి వచ్చిన ఎన్‌సి పార్టీకి 23.43శాతం ఓట్లు రాగా బిజెపికి 25.64 శాతం ఓట్లు పెరగగా కాంగ్రెస్ కేవలం ఆరు సీట్లకు మాత్రమే పరిమితమయిందని గుర్తు చేశారు.బిజెపికి హాట్రిక్ విజయాన్ని అందించి డబుల్ ఇంజన్ సర్కార్‌ను ప్రజలు ఏర్పాటు చేయడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు.

## శాంతి భద్రతల పరిరక్షణకే కార్డెన్ సెర్చ్

**ఎసిపి వాసాల సతీష్**

**హుస్నాబాద్ రూరల్, అక్టోబరు 9, ప్రభాతవార్త**

శాంతి భద్రతల పరిరక్షణకే కార్డెన్ సెర్చ్ నిర్వ హిస్తున్నామని హుస్నాబాద్ ఎసిపి వాసాల సతీష్ అన్నారు. బుధవారం పట్టణ శివారులోని డబుల్ బెడ్ రూంల సముదాయంలో సిఐ కోంద్ర శ్రీనివాస్ ఆధ్వర్యంలో కార్డెన్ సెర్చ్ నిర్వహించారు.ఈ సందర్భంగా పోలీస్ సిబ్బంది నార్కోటిక్ డాగ్ ఫోర్స్ తో అనుమానాస్పద ప్రాంతాల్లో సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎసిపి మాట్లాడుతూ ప్రజల రక్షణ, వారికి భద్రతభావం కలిగించేందుకు ఈ కమ్యూనిటీ కాంటాక్ట్ నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సెర్చ్‌లో ఎలాంటి అనుమతులు లేని 15 ద్విచక్ర వాహనాలతోపాటు 5ఆటోలు సీజ్‌చేసినట్లు సూచించారు. పట్టణంతో పాటు గ్రామాలలో కొత్త వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. గంజాయి, మత్తు పదార్థాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. గత జూలై నుంచి దేశ వ్యాప్తంగా అమలవుతున్న నూతన చట్టాల గురించి వివరించారు. నూతన చట్టాలలో మహిళలకు పెద్దపీట వేయడం జరిగిందని, ఈ చట్టాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలన్నారు. నేరాలను నియంత్రించేందుకు పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నేను సైతం కార్యక్రమంలో ప్రజలు, ప్రజాప్రతినిధులు, ఉద్యో గులు పాల్గొని వారి వారి గ్రామాల్లో సిసి కెమోరాల ఏర్పాటుకు ముందుకు వచ్చి సహకరించాలన్నారు. ప్రజలు సైబర్ నేరాలకు పాల్పడితే వెంటనే 1930 కు ఏదైనా సమస్య ఉంటే 100కు ఫోన్ చేసి పోలీసుల సహాయం తీసుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ ఎస్ఐ తోట మహేష్,కోహెడ ఎస్ఐ అభిలాష్, అక్కన్నపేట ఎస్ఐ విజయ్‌భాస్కర్ సిబ్బంది, డాగ్ స్క్వాడ్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న హుస్నాబాద్ ఎసిపి వాసాల సతీష్



తిమ్మారెడ్డిపల్లిలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న వంటేరు ప్రతాప్‌రెడ్డి

## దుర్గమాతను దర్శించుకున్న ఎఫ్‌డిసి మాజీ చైర్మన్

**కొండపాక, అక్టోబరు 9, ప్రభాతవార్త :** దేవి నవరాత్రుల్లో భాగంగా బుధవారం తిమ్మారెడ్డిపల్లిలో ఎఫ్‌డిసి మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి దుర్గమాతను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన వెంట బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు నూనె కుమార్, కార్యకర్తలు పాతకోటి లింగం, మహిపాల్‌రెడ్డి, మల్లమారి రవీందర్, సాదుపల్లి కనకసేనగౌడ్, సున్నం భాస్కర్, పిట్ల దర్గయ్య, వంగ శ్రీనివాస్, భూర్గోజు బాలబ్రహ్మం అధ్వర్యంలో పూజలు జరిపి అతిథులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. దుర్గమాత నవరాత్రోత్సవ మండప నిర్వహణ కమిటీ సభ్యులు రామ్‌రెడ్డి, ఏర్పుల బాల్‌రాజ్, సాదుపల్లి నర్సింలు, కొల స్వామి, ఎర్రోళ్ల బాలయ్య పాల్గొన్నారు. అదే విధంగా కుకునూరుపల్లి మండల కేంద్రంలో అయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. అయన వెంట పిస్క అమరేందర్, గౌటి సంపత్, నాగరాజు, నరేష్, భూపాల్, కుమార్ పాల్గొన్నారు.

## అమ్మవారికి ఘనంగా ప్రత్యేక పూజలు

**కొమురవెల్లి, అక్టోబరు 9, ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని శ్రీమల్లికార్జున స్వామి దేవాలయంలో దేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా బుధవారం అగ్రోదకం, గణపతి, గౌరీపూజ, స్వస్తివాచనం, అంకురార్పణ పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అమ్మవారికి చదుషష్ట్యవచానపూజ, అగ్ని ప్రతిష్ఠా, మహాగణపతి, మూల నక్షత్ర సందర్భంగా విశేష సరస్వతీ మంత్ర హోమం జరిపించారు. అనంతరం తీర్థ ప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, ప్రధాన అర్చకులు మహాదేవుని మల్లికార్జున్, స్థానాచార్య మల్లయ్య, పర్యవేక్షకులు శ్రీరాములు సురేందర్, ఎఈ భాస్కర్‌రావు, అలయ అర్చకులు, సిబ్బంది, ఎస్ఐ లింగంపల్లి రాజుగౌడ్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## సద్దుల బతుకమ్మకు ఏర్పాట్లు పూర్తి

**మిరుదొడ్డి, అక్టోబరు 9, ప్రభాతవార్త :** తెలంగాణలో అత్యంత ఘనంగా జరుపుకునే బతుకమ్మ పండుగ కోసం రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తుందని కాంగ్రెస్ మండల అధ్యక్షులు మద్దెల రాజేశం, నాయకులు చెన్నై భూపాల్ గౌడ్ అన్నారు. గురువారం నిర్వహించే సద్దుల బతుకమ్మ కోసం మండల కేంద్రంలోని పెద్ద చెరువు వద్ద చేసిన ఏర్పాట్లను కాంగ్రెస్ నాయకులు ఎంపిడిఓ గణేష్‌రెడ్డి,తాజా మాజీ సర్పంచ్ రంగన్నమైన రాములతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ అత్యంత ఘనంగా జరుపుకునే దసరా బతుకమ్మ కోసం రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాల ఏర్పాటు చేసిందని తెలిపారు.సద్దుల బతుకమ్మ కోసం చెరువుల వద్ద ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం కృషి చేసిందని తెలిపారు. కార్యక్రమంలో ఎంపిఈవో గ్రామస్తులు కాస కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

## దుర్గామాతను దర్శించుకున్న బిజెపి మండల అధ్యక్షుడు

**మర్కుక్, అక్టోబరు 9 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని గంగాపూర్ గ్రామంలో ఏర్పాటుచేసిన దుర్గామాతను బుధవారం బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు సాయిరెడ్డి రాంరెడ్డి దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా రాంరెడ్డిని అమ్మవారి కండువాతో సన్మానించి ప్రసాదం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అమ్మవారు కరుణ కటాక్షాలతో అందరూ బాగుండాలని కోరుకున్నట్లు తెలిపారు. గంగాపూర్‌లో ఏర్పాటు చేసిన దుర్గామాత మండపంలో భక్తిశ్రద్దలతో పూజలు నిర్వహిస్తున్న మండప నిర్వాహకులకు అభినందనలు తెలిపారు. యువత చెడు మార్గంలో కాకుండా భక్తి మార్గంలో నడవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో దుర్గామాత మండప నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## బతుకమ్మ ఏర్పాట్లను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్



పాండువుల చెరువు వద్ద ఏర్పాట్లను పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్మన్

**గజ్వేల్, అక్టోబరు 9 (ప్రభాతవార్త):** గజ్వేల్–ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని పలు చెరువుల వద్ద సద్దుల బతుకమ్మ సందర్భంగా చేస్తున్న ఏర్పాట్లను మున్సిపల్ చైర్మన్ ఎన్‌సి.రాజమౌళి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలోని పాండవుల చెరువు, ఊరచెరువు, బడిచెరువు, క్యాసారం చెరువు, సంగుపల్లి చెరువుల వద్ద విద్యుత్ స్తంభాల ఏర్పాటు, సానిటేషన్, బుషెస్ క్లీనింగ్ పనులను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ గోల్కొండ నర్సయ్య, వైస్ చైర్మన్ జకియోద్దీన్, సానిటరీ ఇన్‌స్పెక్టర్ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## బహుజనుల హక్కుల కోసం పోరాడిన వ్యక్తి కాన్షిరాం

### బిఎస్‌పి నియోజకవర్గ ఇన్‌చార్జి రవీందర్‌గౌడ్



కాన్షిరాం చిత్రపటానికి పూలమాల వేస్తున్న బిఎస్పి నాయకులు

**హుస్నాబాద్ టౌన్, అక్టోబరు 9, ప్రభాతవార్త :** బహుజనుల హక్కుల కోసం పోరాడిన మహనుబావుడు మాన్యశ్రీ కాన్షీరాం అని బిఎస్పి హుస్నాబాద్ నియోజకవర్గ ఇంచార్జి పచ్చిమట్ల రవిందర్‌గౌడ్ అన్నారు. బుధవారం పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఆపార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు కాన్షిరాం 18వ వర్ధంతిని పార్టీ శ్రేణులతో కలిసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బహుజనుల హక్కుల కోసం పోరాడిన కాన్షిరాంకు కేంద్ర ప్రభుత్వం భారతరత్న అవార్డు ప్రకటించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ మాజీ జిల్లా అధ్యక్షులు దేగల వెంకటేశం, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎనగందుల శంకర్,నియోజకవర్గ కన్వీనర్ వేల్పుల రాజు,మండల అధ్యక్షులు దుండ్ర రాంబాబు,నాయకులు బాబు, విక్రమ్, అరుణ్, మొగిలి, శ్రీనివాస్, లక్ష్మన్ తదితరులు పాల్గొన్నారు.

## బిఎస్‌పి వ్యవస్థాపకుడు కాన్షిరాంకు నివాళులు

**కొండపాక, అక్టోబరు 9, ప్రభాతవార్త :** బడుగు బలహీన వర్గాల అశాజ్యోతి బహుజన సమాజ్ పార్టీ వ్యవస్థాపకులు మాన్యశ్రీ కాన్సీరాం 18వ వర్ధంతిని కుకునూరుపల్లి మంల కేంద్రంలో అశని కనకప్రసాద్ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం అయన చేసిన సేవలను కొనియాడారు. ఆయన భారత రత్న, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ అడుగు జాడల్లో నడుస్తు బహుజన వర్గాలకు చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. మనమందరం అయన చూపిన బాటలో నదుచుకుందామని పిలుపు నిచ్చారు.



కాన్షిరాం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న నాయకులు

## కొత్తరకం గోధుమ విత్తనాన్ని విడుదల చేసిన నూజివీడ్ సీడ్స్



సీడ్స్ కంపనీలో కేక్ కట్ చేస్తున్న సంస్థ ప్రతినిధులు

**మేడ్చల్, అక్టోబరు 9. ప్రభాతవార్త :** అధిక దిగుబడినిచ్చే కొత్త రకం గోధుమ విత్తనంతో రైతులకు ఎంతో మేలు జరుగుతుందని నూజివీడ్ సీడ్స్ కంపనీ ఎండీ మండవ ప్రకాకర్‌రావు అన్నారు. నూజివీడు సీడ్స్ కంపనీ కొత్తగా ఎన్‌డబ్ల్యుఎస్ 2194 బాద్షా పేరతో తయారు చేసినగోధుమవిత్తనాన్ని ఆన్‌లైన్ ద్వారా మేడ్చల్ మండలంలోని కండ్లకోయలో గల నూజివీడు సీడ్స్ కంపనీలో బుధవారం కంపనీ ఎండీ విడు దల చేశారు. ఈ సందర్భంగా కంపనీలో కంపనీ ప్రతినిధులు, కార్మికులు కేక్ కట్ చేసి విత్తనానికి స్వాగతం కలికారు. ఈ సందర్భంగా ఆన్‌లైన్ ద్వారా అయన మాట్లాడుతూ ఇది భారత ప్రభుత్వంచే ఆమోదించబడిన మొదటి గోధుమ రకం విత్తనమని అన్నారు. పంటలోని ప్రతి గింజ నాణ్య తతో ఉంటడంతో మార్కెట్‌లో రైతులకు అధిక ధర పలుకుతుందన్నారు. తెలంగాణ, మధ్యప్రదేశ్, గుజరాత్, ఛత్తీసగడ్ రాష్ట్రాల్లో ఈ పంటకు అను కూలంగఉంటుందని, రైతులు ఈవిత్తనాన్ని ఉపయోగించి అధిక దిగుబడితో లాభాలను ఆర్జించాలని కోరారు కంపనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

## రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్టు చైర్మన్ ఆర్థిక సహాయం



ఆర్థిక సహాయం అందజేస్తున్న మాజీ జడ్పీటిసి జర్పుల దశరథ్‌నాయక్

**కడ్తాల్, అక్టోబరు 9 ప్రభాతవార్త :** మండల పరిధిలోని గానుగుమర్ల తండా గ్రామ పంచాయతీ పరిధిలోని కానుగుబాయి తండాకు చెందిన ఇస్లావత్ బిచ్చి అనారోగ్యంతోబుధవారం ఉదయం 6గం.లకు మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న కడ్తాల్‌మాజీ జడ్పీటిసి జర్పుల దశరధ్ నాయక్‌వెంటనే కానుగుబావిచేరుకునిబిచ్చిమృతదేహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరా మర్శించి వారి కుటుంబానికి జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్టు ద్వారా రూ. 5 వేల ఆర్థిక సాయం అందజేశారు. అనంతరం మండలంలోని రావి చెడు గ్రామానికి చెందిన కళావతి కుటుంబ సభ్యులను పరామర్శించి వారి కుటుంబానికి రూ. 5 వేల ఆర్థిక సాయం అందించారు. మాజీ ఎంపిటిసి గోపాల్, డైరెక్టర్ సేవ్యనాయక్, మాజీసర్పంచ్ రాములు, మాజీ ఉపసర్పంచ్ శారదా పాండు, రైతు సమితి సభ్యులు నరసింహ,డైరెక్టర్ లాయక్‌అలీ, మాజీ వార్డు సభ్యులు భీమన్ లక్ష్మణ్, నాయకులు లక్‌పతి, శ్రీను, రాజు బిచ్చయ్య, టిక్‌లాల్, కిషన్, చందర్, కోటయ్య, పాండు, సేవ్య లక్ష్మణ్, రవి, గోపి, శంకర్, జెడిఎన్ వ్యవస్థాపక అధ్యక్షులు రమేష్, నర్సింగ్, జగన్ నాయకులు పాల్గొన్నారు.

## గురుకుల్‌లో ముగిసిన ముగ్గుల పోటీలు

**ఘట్‌కేసర్, అక్టోబరు 9, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మున్సిపల్ గురుకుల్ మైదానంలో ముగ్గుల పోటీలు ఉత్సాహంగా జరిగాయి. జన చైతన్యసేవా సమితి, స్వామి వివేకానంద యువజన సంఘం ఆధ్వర్యంలో స్వర్గీయ బర్ల పద్మమ్మ జ్ఞాపకార్ధం ముగ్గుల పోటీలు నిర్వహించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్, కౌన్సిలర్ బర్ల శశికళ దేవేందర్‌లు విచ్చేసి ముగ్గులపోటీలను తిలకించారు. ఈసందర్భంగా చైర్‌పర్సన్‌తో పాటు ఆడపడుచులకు ఉచితంగా మెహిందీ వేయించారు. యువతులు వివిధరకాల రంగులతో రంగువల్లులను ఆకర్షణీయంగా తీర్చిదిద్దారు. ముగ్గుల పోటీలలో గెలుపొందిన మహిళలకు బహుమతులు అందజేస్తామని నిర్వహకులు తెలిపారు. కౌన్సిలర్ బేతాల నర్సింగ్‌రావు, మాజీ వార్డు సభ్యులుబర్ల దేవేందర్, మున్సిపల్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బర్లరాధాకృష్ణ, ఇడబ్ల్యుఎస్‌కాలనీ అధ్యక్షులు కేశవపట్నం అంజనేయులు, కార్యదర్శి శశిధరణ్, అబ్బసాని పొన్నయ్యయాదవ్, రాజ బోయిన రాంచందర్, జేసీఎస్ఎస్ ప్రధానకార్యదర్శి సార శ్రీనివాస్‌గౌడ్, ఆర్గనైజింగ్‌కార్యదర్శి శివరాత్రి సురేశ్, నాగభూషణం చారీ, దంతూరి గోపాల్‌గౌడ్, వంశీ పాల్గొన్నారు.

## ఘట్‌కేసర్ ఇన్‌స్పెక్టర్‌గా పరశురాం

**ఘట్‌కేసర్, అక్టోబరు 9, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ ఇన్‌స్పెక్టర్‌గా పరుశరాం నియమితులయ్యారు. రాచకొండ సీపీ సుధీర్‌బాబు పలువురు ఇన్‌స్పెక్టర్లను బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. గత మార్చి 2వ తేదీ నుంచి ఇక్కడ ఇన్‌స్పెక్టర్‌గా ఏడు నెలలపాటు విధులు నిర్వహిస్తున్న ఎస్.సైదులుపై ఘట్‌కేసర్ మున్సిపల్ కౌన్సిలర్ కడుపొల్ల మల్లేశ్ కుమారుడు ఓహత్య కేసులో నిందితుడు నరేశ్ ఫిర్యాదు చేయడంతో సీపీ విచారణ జరిపి సీఐని సస్పెండ్ చేశారు. ఘట్‌కేసర్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న పరుశరాంను సీపీ ఘట్‌కేసర్ ఎస్‌హెచ్ఓగా నియమించారు. ఘట్‌కేసర్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్‌గా వై.రవీందర్‌ను నియమించారు. ఎల్‌బినగర్ సీసీఎస్ నుంచి ఆయన ఘట్‌కేసర్ ట్రాఫిక్ విభాగానికి బదిలీపై వచ్చారు. బదిలీపై వచ్చిన సీఐ పరుశరాం బుధవారం పీఎస్‌లో బాధ్యతలు చేపట్టారు. ఘట్‌కేసర్ ఎస్ఐ అశోక్‌ను ఎల్‌బినగర్ సీసీఎస్‌కు బదిలీ చేస్తూ సీపీ ఆదేశాలు ఇచ్చారు.

## తహశీల్దార్ కార్యాలయంలో బతుకమ్మ సంబురాలు



తహశీల్దార్ కార్యాలయంలో బతుకమ్మ సంబురాలు

**కొడంగల్, అక్టోబరు 9ప్రభాతవార్త :** తెలంగాణారాష్ట్ర పండుగ బతుకమ్మ ఉత్సవాలను పురస్కరించుకొని కొడంగల్ తహశీల్దార్ కార్యాలయ ఆవరణలో 8వ రోజు తహశీల్దార్ విజయ్‌కుమార్,డిప్యూటీ తహశీల్దార్, తాహశీల్దార్ కార్యాలయ సిబ్బందితో పాటు మండలస్థాయి శాఖల సిబ్బంది బతుకమ్మ ఉత్సవాలను నిర్వహించారు.ఉత్సవాల్లోడిప్యూటీ తహశీల్దార్ శ్రీనివాస్,ఎలక్షన్ డీటీ అనిత,సిబ్బంది సంధ్యా రాణి, సుజాత. జ్యోతి, వ్యవసాయశాఖ ఏఈ లావణ్యలతో పాటు జూనియర్ అసిస్టెంట్‌లు గోపాల్ పాల్గొని బతుకమ్మలలతో పాల్గొని అడవి,పాడి సంబు రాలు చేసుకున్నారు.

## ఉర్సుఉత్సవాలను జయప్రదం చేయండి



ఉర్సు ఉత్సవాలకు ముస్తాబవుతున్న ఎలికట్ట దర్గా

**షాద్‌నగర్, ప్రభాతవార్త, (అక్టోబరు 9) :** మండలంలోని ఎలికట్ట గ్రామ పరిధిలో గల హాజరత్ సయ్యద్ అబ్బాస్ షా ఖాద్రీ చిస్టీ ఉరిఫియత్ పీర్‌గైబ్ సాబ్ రహమతుల్లా 175వ ఉర్సు ఉత్సవాలు ఈనెల 21 నుండి ప్రారంభం కానున్నాయని దర్గా నిర్వాహకుడు మహ్మద్ అన్వర్ పాష వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్టోబరు 21న గంధోత్సవంతో ప్రారంభమయ్యే ఉత్సవాలు 23వ తేదీ వరకు కొనసాగుతాయన్నారు. అక్టోబరు 22న దీపారాధన, 23న ఫాతేహా ఉంటుందన్నారు. ఈ ఉత్సవాలకు షాద్‌నగర్ శాసనసభ్యులు వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యేలు ప్రతాప్ రెడ్డి, అంజయ్య యాదవ్‌లతో పాటు పలువురు నాయకులు పాల్గొంటారని తెలిపారు. ఈ ఉర్సు ఉత్సవాల్లో ప్రజలంతా అధిక సంఖ్యలో పాల్గొని తమవంతుగా దర్గా అభివృద్ధికి ఆర్థిక సాయం అందించాలని పిలుపునిచ్చారు.

# ఘనంగా సద్దుల బతుకమ్మ సంబరాలు



సద్దుల బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న మహిళలు



ప్రత్యేకపూజలు నిర్వహించిన బిజెపి నాయకులు



అన్నప్రసాద వితరణ చేస్తున్న మాజీఎంపిపి

**ఘట్‌కేసర్, అక్టోబరు9, ప్రభాతవార్త:** తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు బతుకమ్మ ప్రతీకగా నిలుస్తుందని మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్ అన్నారు. ఘట్‌కేసర్ పట్టణంలో మంగళవారం రాత్రి జరిగిన సద్దుల బతుకమ్మ వేడుకలు అంబరాన్నంటాయి. నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఇక్కడ 7వ రోజునే సద్దుల బతుకమ్మ పండుగను జరుపుకోవడం అనవాయితీగావస్తోంది. గురుకుల్ మైదానంలో జనచైతన్యసేవా సమితి,స్వామివివేకానంద యూత్, యువజనసంఘాల సంయుక్త ఆధ్వర్యంలోమాజీ సర్పంచ్–జన చైతన్యసేవాసమితి వ్యవస్థానికులు అబ్బసాని యాదగిరియాదవ్‌నేతృత్వంలో బతుకమ్మ సంబరాలు ఉత్సాహంగా నిర్వహించారు.మున్సిపల్ చైర్‌పర్సన్ పావని జంగయ్య యాదవ్, టీపీసీసీ ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేశ్‌యాదవ్‌లు ముఖ్యఅతిధిగా విచ్చేసి బతుకమ్మ ఉత్సవాలను ప్రారంభించారు.

ఈ సందర్భంగా ప్రజాప్రతి నిధులు, నాయకులను నిర్వహకులు శాలువాలతో సన్మానించారు. శివారెడ్డి గూడ, బొక్కోనిగూడ, దత్తాత్రేయనగర్, బాలాజీ నగర్, గాంధీనగర్, ఇడబ్ల్యు ఎస్ కాలనీ, రాంనగర్, అంబేద్కర్‌నగర్, ఎంఆర్‌నగర్, టీచర్స్‌కాలనీ, కెఎల్ ఆర్‌నగర్, సాయినగర్, మేడపాటినగర్, వేమనానగర్, పటేల్‌నగర్ తదితర కాలనీల్లో సద్దుల బతుకమ్మ వేడుకలు జరుపుకున్నారు. బతుకమ్మలనుచిన్న చెరువు,ఎరుమల్లెవాగు, చెట్టేరు కుంటలో నిమజ్జనం చేశారు. టీపీసీసీ ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేశ్ యాదవ్, మేడ్చల్ బిబ్లాక్ అధ్యక్షులు వేముల మహేశ్‌గౌడ్, ఆర్‌బిఎస్ మాజీ సమన్వయ కర్త కొంతం అంజిరెడ్డి, మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు ముత్యాలు యాదవ్, ప్రధాన కార్యదర్శి బర్ల రాధాకృష్ణ, కౌన్సిలర్లు బర్ల శశికళ, కొమ్మగోని రమాదేవి, బేతాల నర్సింగ్‌రావు, కుతాడి రవీందర్,మాజీ వార్డు సభ్యులు బర్ల దేవేందర్ పాల్గొన్నారు.

### గురుకుల్‌లో దుర్గామాత పూజ,అన్నప్రసాద వితరణ

**ఘట్‌కేసర్,అక్టోబరు 9, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్‌లోని గురుకుల్ మైదానంలో దుర్గామాత పూజలు వైభవంగా జరుగుతున్నాయి. శ్రీభవాని నవరాత్రి ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండపంలో దుర్గామాతను ఘట్‌కేసర్ మాజీ ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి, మాజీ సర్పంచ్ అబ్బసాని యాదగిరియాదవ్‌లు దర్శించుకొని ప్రత్యేక పూజలుచేయగా వారిని సన్మానించారు.అనంతరం అన్నప్రసాదవితరణ కార్యక్రమాన్ని వారు భోజనం వడ్డించి ప్రారంభించారు.దుర్గామాతను పెద్ద సంఖ్యలో దర్శించుకున్న భక్తులు అమ్మవారి అన్నప్రసాదాన్ని స్వీకరించారు. నిర్వహకులు కొమ్మిడి శివప్రదీప్‌రెడ్డి, కొమ్మిడి విక్రాంత్‌రెడ్డి పాల్గొన్నారు.

## నవరాత్రి ఉత్సవాలతో ఆధ్యాత్మిక శోభ: వజ్రేశ్

**ఘట్‌కేసర్, అక్టోబరు 9, ప్రభాతవార్త:** దసరా సందర్భంగా నిర్వహిస్తున్న దేవినవరాత్రి ఉత్సవాలతో భక్తి, ఆధ్యాత్మిక వాతావరణం నెలకొందని టీపీసీసీ ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేశ్‌యాదవ్ అన్నారు. ఘట్‌కేసర్‌లో ఆయన దుర్గామాతను దర్శించుకొని నాయకులతో కలిసి ప్రత్యేక పూజలు చేయగా నిర్వహకులు సన్మానించారు. ఘట్‌కేసర్ ఎదులాబాద్ రోడ్డులోని నాగులమ్మ .అనంతరం జడ్పీ బాలికల ఉన్నత పాఠశాల వద్ద జై దుర్గాభవాని యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆర్‌బిఎస్ మాజీ సమన్వ యకర్త కొంతం అంజిరెడ్డి, కౌన్సిలర్ బత్తుల నరేశ్‌యాదవ్, మాజీసర్పంచ్ మెడబోయిన వెంకటేశ్, మాజీ ఉపసర్పంచ్ రాజబోయిన యాదగిరియాదవ్, మాజీవార్డు సభ్యులు మామిండ్ల చిత్తారియాదవ్, బొక్క ప్రభాకర్‌రెడ్డి, బింగి యుగంధంగౌడ్, ఎండి. రహిముద్దిన్, నానావత్ సురేశ్‌నాయక్, విబి. వెంకట నారాయణ, మెడబోయిన జంగయ్య, డిసిసి కార్యదర్శి ఉల్లి అంజ నేయులు, మున్సిపల్‌పార్టీ ఉపాధ్యక్షులు బొక్క ప్రభాకర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి బర్ల రాధాకృష్ణ, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొక్క సంజీవరెడ్డి, నాయకులు కవాడి మాధవరెడ్డి, పి.శశిధరణ్, సామల అమరేందర్, నార్ల మల్లేశయాదవ్, సాయిచరణ్‌రెడ్డి, మామిండ్ల కార్తీకయాదవ్, కవాడి వేమనరెడ్డి, సందీప్‌రెడ్డి, ఎం.మహేశ్ పాల్గొన్నారు.

## నవరాత్రుల ఉత్సవాలలో..

### దుర్గామాతకు అంజనేయులుగౌడ్ పూజలు,అన్నప్రసాద వితరణ



మక్తాలో దుర్గామాత పూజ చేస్తున్న అంజనేయుగౌడ్

**ఘట్‌కేసర్,అక్టోబరు9,ప్రభాతవార్త:** చౌదరిగూడ మక్తాలో శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలను శ్రీదుర్గాభవాని మణికంఠ సేవాసమితి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కట్ట అంజనేయులుగౌడ్ ఆధ్వర్యంలో దుర్గామాతను మండపంలో ప్రతిష్ఠించి నిత్యం ప్రత్యేక పూజలు చేస్తున్నారు.నవరాత్రి ఉత్సవాలలో భాగంగా అంజనేయులు గౌడ్, అర్చకులు అమ్మవారిని వివిధ రూపాలలో అలంకరించి భక్తి, శ్రద్దలతో అమ్మవారిని కొలుస్తున్నారు.ప్రతియేటా ఇక్కడ దుర్గామత ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. బుధవారం మధ్యాహ్నం మండపం ఆవరణలో అన్నప్రసాద వితరణ చేశారు. భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి అమ్మ వారి ప్రసాదాన్ని స్వీకరించారు.

### అమ్మవారికి బిజెపి నాయకుల పూజలు

**మేడ్చల్, అక్టోబరు 9. ప్రభాతవార్త :** గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీలో నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా దుర్గామాతా మండపంలో మూల నక్షత్రం సందర్భంగా బుధవారం అమ్మవారికి బిజెపి నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.అమ్మవారిని దర్శించుకున్న నాయకులు ప్రత్యేకపూజలు నిర్వహించి ప్రజలుసుఖసంతోషాలతో ఉండే విదంగా చూడా లని అమ్మవారికి వేడుకున్నారు. బిజెపి జిల్లా అధ్యక్షుడు విక్రంరెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్ దొడ్ల మల్లికార్జున్ ముదిరాజ్, బిజెపి మున్సిపల్ అధ్యక్షుడు శ్రీనివాస్, నాయకులు అశోక్, శ్రీధర్, గణేష్, పవన్‌రెడ్డి, నవీన్ పాల్గొన్నారు.

## దేవి నవరాత్రి ఉత్సవాల్లో అన్నదాన కార్యక్రమం

**కొడంగల్,అక్టోబరు9ప్రభాతవార్త:** కొడంగల్‌పట్టణంలోని సిటిజన్ క్లబ్ మైదానంలో దేవి నవరాత్రిఉత్సవాలు ఘనంగ కొనసాగుతున్నాయి. సనాతన ధర్మ పరిరక్షణ సమితి అద్వర్యంలో ప్రతిరోజు అమ్మవారికి ప్రత్యేక పూజలతో పాటు బతుకమ్మ ఆటాపాటలతో హోరెత్తున్నాయి. యోగిని బ్రహ్మకుమారి పరిమళ కొడంగల్‌నియోజకవర్గ ఇంచార్జ్ అద్వర్యంలో అన్నదాన కార్య క్రమాన్ని నిర్వహించగా ముఖ్య అతిధులుగా సనాతన ధర్మ పరి రక్షణసమితి గౌరవ అధ్యక్షులు,మున్సిపల్ చైర్మెన్ ఆర్ జగదీశ్వర్‌రెడ్డి,అధ్యక్షులు కొత్రి



అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్

కలక్ష్మీ నారాయణగుప్త,విశ్రాంత ఉపాద్యాయులు రాధాకృష్ణ,అచ్చుకట్ల శ్రీకాంత్,ఉపాద్యాయులు అశోక్, వెంకట్ రాములు,మాఫీ వెంకట్ ,వెంకటేష్ పాల్గొన్నారు.

## మార్కండేయ ఆలయంలో పండుగలా అక్షరాభ్యాసం



చిన్నారులకు అక్షరాభ్యాసం చేయిస్తున్న నిర్వహకులు

**ఆమనగల్లు, అక్టోబరు 9, ప్రభాతవార్త:** దేవినవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మార్కండేయ కొండపై గలమార్కండేయ దేవాలయంలో బుధవారం దుర్గాదేవి శ్రీసరస్వతిదేవి అవతారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. శ్రీసరస్వతి దేవి అవతారంలో పూజలందుకున్న సంధర్భంగా నిర్వహకులు మార్కండేయదేవాలయంలో చిన్నారులకు అక్షరాభ్యాసం కార్యక్రమాన్ని పండగలానిర్వహించారు. అక్షరాభ్యాసంకార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొన్న చిన్నారుల చేత తల్లిదండ్రుల సమక్షంలో అక్షరాలను చేతితో రాయి ంచారు. అంతకు ముందు ఆలయ పూజారి చెరుకు అక్షయ్‌కుమార్ ఆధ్వర్య ంలో దుర్గాదేవికి నిత్యపూజలు నిర్వహించారు. ప్రముఖ చిత్రకారుడు అప్పం రాఘవ ఉదయశ్రీ, మసున మురళీధర్‌మానస దంపతులు అమ్మవారికి నిత్య పూజలు చేశారు. ఉత్సవాలకు హాజరైన భక్తులకు అన్నప్రసాద కార్యక్రమం చేపట్టారు. శ్రీసరస్వతి దేవి అవతారంలో నిర్వహించిన పూజలతో ఆలయ పరిసరాలు సరస్వతిదేవి నామస్మరణతో మారుమ్రోగిపోయాయి. ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు ఎంగలి బాలకృష్ణ, అప్పం శ్రీనివాస్, పున్న శ్రీనివాస్, మామిడిశెట్టి రవి, ఎంగలి రమేశ్, రాఘవేందర్, తిరుపతయ్య, బోడలింగం, సోమశేఖర్, చంద్రమౌళి, శ్రీధర్, నిరంజన్, చిలుకూరి ఆంజనేయులు, ఎంగలి ప్రసాద్, అలివేలు, లతశ్రీ, ఉదయశ్రీ, ఎంగలి రమ్యశ్రీ, సుజాత, లీలావతి, పద్మ, నీరజ ఉన్నారు.

## కన్యకపరమేశ్వరి ఆలయంలో ఘనంగా ఉత్సవాలు

**ఆమనగల్లు, అక్టోబరు09, ప్రభాతవార్త:** పట్టణంలోని శ్రీవాసవి కన్యకపరమేశ్వరి ఆలయంలోదేవిశరన్నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా సాగుతున్నాయి.బుధవారం నాటికి ఉత్సవాలు ఏడవరోజుకు చేరు కున్నాయి. ఉత్సవాలకు వయోభేదం లేకుండా భక్తులు పెద్ద సంఖ్యలో తరలిరావడంతో ఆలయ పరిసరాలు కిటకిటలాడాయి. కాగా ఏడవరోజు బొజ్జ నరసింహ్మా, బికుమాండ్ల ప్రమోద్, బికుమాండ్ల రవి దంపతులు అమ్మవారికి పూజలు చేశారు. దుర్గాదేవి సరస్వతిదేవి అవతారంలో దర్శనం ఇచ్చింది. నిత్యపూజలు, అక్షరభ్యాసం, హోమం వంటి ప్రత్యేక ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించారు. ఉత్సవాల సంధర్భంగా ఆలయాన్ని విద్యుత్ దీపాలతో అలంకరించగా విద్యుత్ వెలుగుల్లో ఆలయం జిగేల్లున దర్శనం ఇస్తుంది. ఆలయానికి విచ్చేసిన భక్తులకు నిర్వహకులు అన్నదానం చేశారు. ఆలయఅ భివృద్ధి కమిటీ అధ్యక్షుడు వీరబొమ్మ రాంమోహన్‌గుప్త, ప్రధాన కార్యదర్శి బికుమాండ్ల నర్సింహ్మా, కోశాధికారి బికుమాండ్ల శ్రీనివాస్, బిలకంటి రంగయ్య, నరసింహ్మా జూలూరి ఉన్నారు.

## ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలి

### మార్కెట్ కమిటి వైస్ చైర్మెన్ ఎస్.నారాయన్‌రెడ్డి

**పెద్దేముల్, అక్టోబరు 9, ప్రభాతవార్త:** దుర్గామాతా ఆశీస్సులతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని కోటపల్లి మార్కెట్ కమిటి వైస్ చైర్మెన్ ఎస్ .నారాయన్‌రెడ్డి ఆకాంక్షించారు. దేవి శరన్న వ రాత్రులను పురస్కరించుకొని పెద్దేముల్ మండలం మంబా పూర్‌లో దుర్గమాతా సరస్వతి మాతగా దర్శనమిచ్చారు. దుర్గా మాతకమిటి అధ్వర్యంలో చిన్నారులకు నోటు పుస్తకాలు, పెన్నులు, పెన్సిల్లు, పలకలను ఎస్. నారాయన్‌రెడ్డి అందజేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు నోటు పుస్తకాలు,పెన్సిల్లు అంద జేయడంఅభినందనీయమని అన్నారు. అమ్మవారి ఆశీస్సులతోపాడిపంటలు సమృద్దిగా పండి, పిల్ల పాపలు సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. గ్రామాలలో దుర్గామాత ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం హర్ష నీయమని కొనియాడారు. జిల్లా మత్స్యకార సంఘం డైరెక్టర్ టి. నర్సిములు, సంగెం వెంకటయ్య, చాపల వెంకటయ్య,శ్రీనివాస్, సాయులు, గోపాల్, సాయి కుమార్, హరి తదితరులు పాల్గొన్నారు.

### మాజీ ఎమ్మెల్యేకు దసరా శుభాకాంక్షలు తెలిపిన మాజీసర్పంచ్

**కడ్తాల్, అక్టోబరు 9 ప్రభాతవార్త :** కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్‌కు ముందస్తుగా దసరా శుభాకాంక్షలు తెలిపారు. మాజీ సర్పంచ్ లక్ష్మినర్సింహారెడ్డి, రైతు కోఆర్డినేటర్ జోగు వీరయ్య, గంప శ్రీనివాస్ గుప్తా, శాలువ, పూలమాలలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

### సిఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**షాద్‌నగర్, ప్రభాతవార్త, (అక్టోబరు 9) :** షాద్‌నగర్ నియోజకవర్గ పరిధిలోని కొందుర్గు, కేశంపేట, కొత్తూరు, నందిగామ మండలాలతో పాటు షాద్‌నగర్ పట్టణానికి చెందిన 76 మంది లబ్ధిదారులకు 19 లక్షల 39 వేల ఐదు వందల రూపాయల విలువ చేసే చెక్కులను ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులతో పాటు ఆయా గ్రామాల ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రెండుగా చీలిన కాంగ్రెస్ మండల నాయకులు

**నవాబుపేట, అక్టోబరు 9 ప్రభాతవార్త:** స్థానిక ఎమ్మెల్యే కాలె యాదయ్య టీఆర్ఎస్ నుండి అధికార పార్టీ కాంగ్రెస్ పార్టీలో చేరడంతో మండలంలో రాజకీయ సమీకరణలు మారాయి. కొత్త నీరు వెళ్ళి పాతనీటిని పారదోలిన చందంగాకాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకుల పరిస్థితి మారింది. ప్రస్తుతం ఈపార్టీ నాయకులతీరు అడకత్తెరలో పోక చెక్కల తయారైయింది. పార్టీ కోసం ఆహర్నిశలు శ్రమించి అధికారంలోకి వచ్చాక అంతా తామే అనుకున్న నేపథ్యంలో పరిస్థితులుతారుమారైయ్యాయి.

ఎమ్మెల్యే ఓడినా పార్టీకి పెద్దదిక్కుగా వ్యవహరిస్తున్న కొద్ది ఓట్ల తేడాతో ఓటమి చెందినా భీంభరత్ నాయకత్వంలో అన్నితామై నడిపిస్తాము అనుకొన్న సీనియర్ నాయకు లకు ఎమ్మెల్యేరాకతో పెద్ద గండమే వచ్చిపడింది. ఇన్నాళ్ళు అధికారం లేక అనిశ్చిత పరిస్థితికిలోనైన వారు మరోసారి అదే దుస్థితికి గురవుతామనిఅయోమయానికి లోనవుతున్నారడంలో సందేహం లేదు.. ఏ క్షణానైనా కాంగ్రెస్ పార్టీలో చేరడానికి అనువైన సమయం కోసం వేచి చూస్తున్నారు. ఇదిలా ఉండగామరో వర్గంగా ఉన్న వారు పార్టీ కోసం ఎంతగానో కృషి చేశాం మా స్థానం మాకు ఉంటుంది అనే నమ్మకంతో ఉన్నారు. అయితే వీరు కలిసి నడిచే అవకాశాలు మాత్రం తక్కువగానే ఉన్నాయని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. వీరి వేర్పాటు పోకడతో రెండు వర్గాల నిజమైన కార్యకర్తలకు కొంత ఇబ్బందిగానే ఉందని చెప్ప వచ్చు.

నిన్న మొన్నటి వరకు ఎమ్మెల్యే యాదయ్యకు వ్యతిరేకంగా పనిచేసిన బద్ద శత్రువులు నేడు కలిసి నడవడానికి ఆత్మా భిమానం అడ్డు వస్తుంది. అంతేకాకుండా ఎమ్మెల్యే రాకను కూడా బలంగా వ్యతిరేకించారు. ఈ నేపథ్యంలో ప్రస్తుతం ఎవరికి వారే యమునా తీరే అన్నచందంగా కొనసాగుతున్నారు. ఈ గడ్డు పరిస్థితిని పార్టీ అధిష్టానమే పరిష్కరించాలి.

## దుర్గామాత ప్రాంగణంలో కూచిపూడి నృత్య ప్రదర్శన

**అల్లాదుర్గం, అక్టోబరు 9, ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని శ్రీశిలాం కోట దుర్గామాత ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు కనుల పండువగా కొనసాగుతున్నాయి. మంగళవారం సాయంత్రం దుర్గామాత ఉత్సవ మంటపంలో జానపద నృత్యాల కార్యక్రమంలో భాగంగా హైదరాబాద్‌లోని శ్రీలక్ష్మీ కూచిపూడి కళానిలయం వారిచే కూచిపూడి నృత్యకళా ప్రదర్శన, నారాయణపేట రాగమయి డాన్స్ స్కూల్‌కు చెందిన చిన్నారులు తమ నృత్యకళను ప్రదర్శించారు. ఈ కార్యక్రమాలను తిలకించేందుకు గ్రామస్థులతోపాటు పరిసర గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి చిన్నారుల ప్రదర్శనలు ఆసక్తిగా తిలకించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు మఠం భిక్షపతి, ఎస్ఐ ప్రవీణ్‌రెడ్డి, ప్రజాప్రతినిధులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులుగా భార్యాభర్తలు ఎంపిక

**వెల్దుర్తి, అక్టోబరు 9 ప్రభాతవార్త:** హైదరాబాద్‌లోని ఎల్‌బీ స్టేడియంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉద్యోగ నియామక పత్రాలను బుధవారం అందజేశారు. కాగా మాసాయిపేట నుండి ఇద్దరు భార్యభర్తలు అనూష, దినకర్ ఉపాధ్యాయులుగా నియామక పత్రాలు అందుకున్నారు. లాగే మండల కేంద్రమైన వెల్దుర్తి గ్రామానికి చెందిన రవీందర్‌కు స్కూల్ అసిస్టెంట్‌గా, మానెపల్లి గ్రామానికి చెందిన నరేందర్‌రెడ్డి, బండపోచాన్‌పల్లి గ్రామానికి చెందిన ఆనంద్, చాకలి శ్రీనివాస్‌లు ఉపాధ్యాయులు నియామక పత్రాలు అందుకున్నారు. కాగా వీరికి వారి తల్లిదండ్రులతో పాటు గ్రామస్థులు అభినందనలు తెలిపారు. వారు ఎతో కష్టపడి ఉద్యోగం సాధించినందుకు సంతోషంగా ఉందని వారు హర్షం వ్యక్తం చేశారు. ఉద్యోగాలు తొందరగా భర్తీ చేసిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

## తుల్జాపూర్‌లో ఎంపి శెట్కార్ ప్రత్యేక పూజలు



తుల్జాపూర్‌లో ఎంపి సురేశ్‌శెట్కార్‌కు స్వాగతం పలుకుతున్న అర్చకులు

**నారాయణఖేడ్ టౌన్, అక్టోబరు 9, ప్రభాతవార్త:** మహారాష్ట్రలోని ఉస్మానాబాద్ జిల్లా తుల్జాపూర్‌లో స్వయంభువుగా కొలువున్న తుల్జా భవాని మాతను జహీరాబాద్ ఎంపి సురేష్‌కుమార్ శెట్కార్ కాంగ్రెస్ నాయకులతో కలిసి బుధవారం దర్శించుకున్నారు. ఎంపి సురేశ్‌కుమార్ శెట్కార్‌ను అర్చకులు సాదరంగా స్వాగతం పలికారు. అర్చకులు వేద మంత్రాలు వల్లిస్తుండగా ఎంపి సురేశ్‌కుమార్ శెట్కార్ ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారికి ఒడిబియ్యం, కుంకుమార్చన నిర్వహించారు. ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండేలా దీవించాలని అమ్మవారిని వేడుకున్నట్లు సురేశ్‌కుమార్ శెట్కార్ వివరించారు. కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షుడు కొత్తపల్లి భాస్కర్‌రెడ్డి, కాంగ్రెస్‌పార్టీ న్యాల్‌కల్ మండల అధ్యక్షుడు బిరేదార్ శ్రీనివాస్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఉదయ్‌శంకర్ పాటిల్, మాజీ ఎంపిటిసి సభ్యులు, నాయకులు అశోక్, రాజునాయక్, నరేష్‌గౌడ్, దిశ కమిటీసభ్యులు ప్రకాష్‌రాథోడ్, మైపాతినాయక్ పాల్గొన్నారు.

## చౌటకూరులో ఆయుధ పూజ

**చౌటకూరు, అక్టోబరు 9, ప్రభాతవార్త:** మండల కేంద్రంలో దసరా ఉత్సవాలను పురస్కరించుకుని బుధవారం విశ్వహిందూ పరిషత్ (విహెచ్‌పి), భజరంగ్ దళ్ ఆధ్వర్యంలో ఆయుధ పూజ నిర్వహించారు. అర్చకులు వేద మంత్రాలు వల్లిస్తుండగా ఆయుధ పూజ కార్యక్రమాలు శ్రీ రాం, జయ రాం జయ జయ రాం నినాదాలతో భక్తి శ్రద్దలతో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భజరంగ్‌దళ్ జిల్లా సంయోజక్ ప్రభుకుమార్‌గౌడ్, కార్యకర్తలు చంద్రశేఖర్, ప్రవీణ్, భానుమనీష్, వినోద్, చందు, ఛత్రపతి యువజన సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## ఊరూరా బతుకమ్మ వేడుకలు



ముదిమాణిక్యంలో బతుకమ్మ వేడుకలు జరుపుకుంటున్న దృశ్యం

**పుల్కల్, అక్టోబరు 9, ప్రభాతవార్త:** తెలంగాణ సంస్కృతికి ప్రతీకంగా నిలిచే బతుకమ్మ వేడుకలు ఉమ్మడి పుల్కల్ మండలంలోని ఆయా గ్రామాల్లో బుధవారం ఘనంగా జరుపుకున్నారు. అందంగా అలంకరించుకున్న బతుకమ్మలను గ్రామాల్లోని ప్రధాన కూడలివద్ద ఒకచోట చేర్చుకుని ఆటలు ఆడుతూ పాటలు పాడుతూ ఉత్సవాలను ఘనంగా జరుపుకున్నారు. పుల్కల్ మండలం ముదిమాణిక్యం గ్రామంలోని చెరువు వద్ద విద్యుత్ దీపాలను ఏర్పాటు చేశారు. ఆనందోత్సవాలతో ఆడుకున్న బతుకమ్మలను గ్రామాల శివారులోని చెరువుల్లో నిమజ్జనం చేసుకున్నారు.

## దుర్గామాతను దర్శించుకున్న కార్పొరేటర్ సింధూ



దుర్గామాతను దర్శించుకుంటున్న కార్పొరేటర్ సింధూ ఆదర్శ్‌రెడ్డి

**రామచంద్రాపురం, అక్టోబరు 9, ప్రభాతవార్త:** భారతీనగర్ డివిజన్ పరిధిలో కొనసాగుతున్న దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో కార్పొరేటర్ వెన్నవరం సింధూఆదర్శ్‌రెడ్డి బుధవారం అమ్మవారిని దర్శించుకున్నారు. ఎల్ఐజి కాలనీ, మ్యాక్ సొసైటీ, ఓల్డ్ ఎంఐజి శీర్కి ఆఫీసులలో కొనసాగుతున్న ఉత్సవాలకు ఆమె హాజరు కాగా ఉత్సవ కమిటి నిర్వాహకులు సాదరంగా స్వాగతం పలికారు. ఉత్సవ మంటపంలో అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. ఆయా మంటపాల వద్ద కొనసాగిన అన్నదాన కార్యక్రమంలో కార్పొరేటర్ పాల్గొన్నారు. అలాగే అమీన్‌పూర్ మున్సిపల్ పరిధిలోని వందన పూరి కాలనీలో నిర్వహిస్తున్న ఉత్సవంలో కార్పొరేటర్ సింధూ అదర్శ్ రెడ్డి పాల్గొని అమ్మవారికి పూజలు నిర్వహించి అన్నదానంలో పాల్గొన్నారు.

## మొక్కలు నాటిన అధికారులు

**ఝరాసంగం, అక్టోబరు 9, ప్రభాతవార్త:** ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించుకోవాల్సిన అవసరం ఉందని తహసీల్దార్ తిరుమలరావు, ఎంపిడిఓ సుధాకర్ అన్నారు. బుధవారం ఝరాసంగంలోని రెవెన్యూ, మండల పరిషత్ కార్యాలయాల ఎదుట మామిడి, కొబ్బరి మొక్కలను నాటారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు హన్మంతరావుపాటిల్, నాయబ్ తహసీల్దార్ యాసిన్, ఆర్ఐ రామారావు, జూనియర్ అసిస్టెంట్ విజ్ఞన్, పంచాయతీ కార్యదర్శి సరస్వతి తదితరులు పాల్గొన్నారు.



మొక్కలు నాటుతున్న అధికారులు

# జ్ఞాన సమాజమే 'స్వేరోస్' లక్ష్యం

**సిద్దిపేట రూరల్, అక్టోబరు 9, ప్రభాతవార్త :** స్వేరోస్ నెట్‌వర్క్ ప్రారంభించినప్పటి నుంచి అనేక సామాజిక రుగ్మతులపై ఉద్యమాలు చేస్తూ విజయాలు సాధించిందని సంస్థ వ్యవస్థాపక చైర్మన్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ తెలిపారు. జిల్లా కేంద్రంలో బుధవారం స్వేరోస్ నేషనల్ కన్వెన్షన్ వాల్‌పోస్టర్ ను విడుదల చేసి మాట్లాడారు. మద్యం, సిగరేట్, గుట్కా, వరకట్నం వంటి సామాజిక బలహీనతలను నిర్మూలించేందుకు స్వేరోస్ నెట్‌వర్క్ ప్రతి నిత్యం ఉద్యమిస్తుందన్నారు. కులాలకు, మతాలకు అతీతంగా జ్ఞాన సమాజమే లక్ష్యంగా పోరాటం చేస్తున్న ఏకైక సంస్థ స్వేరోస్ నెట్‌వర్క్ అన్నారు. భారతదేశంతోపాటు ఇతర దేశాలలో సైతం స్వేరోస్ నెట్‌వర్క్ ఏర్పడి అనేక అంశాలపై చర్చించే విధంగా ఈ సంస్థ కృషి చేస్తుందన్నారు. భవిష్యత్‌లో వివిధ ఖండాలలో స్వేరోస్ నెట్‌వర్క్ బలంగా పనిచేస్తుందని నమ్ముతున్నట్లు తెలిపారు. పేదరిక నిర్మూలన, ప్రతి మనిషికి ఉన్నత చదువే లక్ష్యంగా స్వేరోస్ పనిచేస్తుందన్నారు. ఈ నెల 27న సిద్దిపేట జిల్లా బెజ్జంకిలో స్వేరోస్ నేషనల్ కన్వెన్షన్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో సంస్థ రాష్ట్ర కన్వీనర్ దుర్గయ్య, కో-కన్వీనర్ వీరన్న, ప్రధాన కార్యదర్శి ప్రకాష్, ప్రతినిధులు స్వాములు, బొర్రా సురేష్‌కుమార్, మెట్ల శంకర్, జిల్లా అధ్యక్షుడు ఉప్పలేటీ బాబు, ప్రధాన కార్యదర్శి చిన్ని కృష్ణ, ఎడ్ల ప్రవీణ్‌కుమార్, తిరుపతి, మోహన్, విజయ్, సాయిలు, స్వామి పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్

## కళ్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

**కొల్చారం, అక్టోబరు 9 ప్రభాతవార్త:** మీరు నన్ను ఎమ్మెల్యేగా గెలిపించారు.. ప్రభుత్వం అందజేస్తున్న ప్రతి పథకాన్ని మీకు అందేలా కృషి చేసే బాధ్యత నాది అని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతారెడ్డి అన్నారు. బుధవారం కొల్చారం మండల పరిషత్ సమావేశ మందిరంలో తహశీల్దార్ మహమ్మద్ గఫార్ మియా అధ్యక్షతన కళ్యాణ లక్ష్మీ చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే సునితా రెడ్డి హాజరై 76 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మీ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సునితా రెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో బతుకమ్మలు ఆడే ప్రాంతాలను శుభ్రం చేసి, విద్యుత్ దీపాలను ఏర్పాటు చేయాలని అధికారులను సునితారెడ్డి ఆదేశించారు. అలాగే గ్యాస్ కనెక్షన్లు పురుషుల పేర్ల పైన ఉంటే ప్రభుత్వం ఇచ్చే 500 రూపాయల సబ్సిడీ రావడం లేదని, ఈ విషయాన్ని మంత్రి కొండా సురేఖ దృష్టికి తీసుకెళ్లినట్లు సునితా రెడ్డి తెలిపారు. అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 10 నెలలు కావస్తుందని, మహిళలకు నెలకు 2500 రూపాయలు ఇస్తామన్న సంగతి ఏమైందని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తాగునీటిని వృధా చేయొద్దు : ఎంపిడివో



తాగునీటిపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్న ఎంపిడిఓ

**ఝరాసంగం, అక్టోబరు 9, ప్రభాతవార్త:** తాగునీటిని వృధా చేయవద్దని ఎంపిడిఓ సుధాకర్ సూచించారు. బుధవారం మండల పరిధిలోని వనంపల్లి, గంగాపూర్ గ్రామాలను ఎంపిడిఓ సుధాకర్ పరిశీలించారు. వనంపల్లి గ్రామంలో రక్షిత మంచినీటి పథకం నల్లాలకు బిరడాలు లేకపోవడంతో తాగు నీరు వృధాగా పారుతోందని, వార్డులకు సక్రమంగా నీరు సరఫరా కావడం లేదని, ఫలితంగా గొంతులు ఎడుతున్నాయని ప్రజలు ఎంపిడిఓ దృష్టికి తెచ్చారు. నల్లాలకు బిరడాలు బిగింపచేస్తామని, నీరు వృధా కాకుండా ప్రజలు చర్యలు తీసుకోవాలని ఎంపిడిఓ సూచించారు. గ్రామాలు పరిశుభ్రంగా ఉండేలా పంచాయతీ కార్యదర్శులు చూడాలని ఆదేశించారు. ఆయా గ్రామాల్లోని అంగన్‌వాడి కేంద్రాలను ఎంపిడిఓ పరిశీలించారు. గ్రామాల్లో విద్యుత్, తాగునీటి సమస్యలు రాకుండా పంచాయితీ కార్యదర్శులు తమ వంతు చర్యలు తీసుకోవాలని, అందుకు ప్రజలు అధికారులకు తమ వంతు సహకారం అందించాలన్నారు.

## హైదరాబాద్‌కు తరలివెళ్లిన ఉపాధ్యాయ అభ్యర్థులు



హైదరాబాద్‌కు తరలివెళుతున్న సెలెక్టెడ్ ఉపాధ్యాయ అభ్యర్థులు

**జహీరాబాద్, అక్టోబరు 9, ప్రభాతవార్త:** డిఎస్‌సిలో అర్హత సాధించి ఉపాధ్యాయులుగా బాధ్యతలు స్వీకరించనున్న అభ్యర్థులు ఆర్డర్‌లు పొందేందుకు బుధవారం జహీరాబాద్ నుంచి హైదరాబాద్‌కు తరలివెళ్లారు. డిఎస్‌సిలో అర్హత సాధించి అభ్యర్థులను పిఆర్‌టియు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పిఆర్‌టియు టిఎస్ జిల్లా గౌరవ అధ్యక్షులు డాక్టర్ తులసీరామ్ రాథోడ్, మొగుడంపల్లి మండల అధ్యక్షులు చంద్రు రాథోడ, ప్రధాన కార్యదర్శి ఆనంద్, జహీరాబాద్ పట్టణ ప్రధాన కార్యదర్శి తుకారామ్ చవాన్, విఠల్, ఎంఈఓలు బస్వరాజ్, మారుతి రాథోడ్, శ్రీనివాస్ బానోత్, యండి జాఫర్ అలీ, సిఆర్‌పిలు, సెలెక్ట్ అయిన అభ్యర్థులు ఉన్నారు.

## ఘనంగా శరన్నవరాత్రి ఉత్సవాలు

**రామాయంపేట, అక్టోబరు 9, ప్రభాతవార్త :** రామాయంపేట మండలం కాట్రియాల గ్రామంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా దుర్గామాత యూత్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా దుర్గాభవాని పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. గ్రామంలో 14 మంది భవాని మాలాధారణ ధరించడం జరిగింది. అలాగే గ్రామంలో ప్రజలు, భక్తులు ఉదయం, సాయంకాలం దంపతుల చేతుల మీదుగా పూజ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అమ్మవారి మండపం వద్ద మహిళలు, పిల్లలు కోలాటం ఆటలతో సందడి చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకుడు కమ్మరి రమేష్‌చారి-అక్షయ దంపతులు, పప్పుల హనుమన్లు, గట్టగారి రాజయ్య దంపతులు పూజా కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ సందర్బంగా కమ్మరి రమేష్ చారి మాట్లాడుతూ గ్రామంలో పాడిపంటలు సమృద్దిగా పండాలని, గ్రామ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నట్లు తెలిపారు.



బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో వాల్దాస్ మల్లేష్‌గౌడ్, తదితరులు

## రంగంపేటలో బిజెపి సభ్యత్వ నమోదు

**కొల్చారం, అక్టోబరు 9 ప్రభాతవార్త:** మండలంలో బీజేపీ సభ్యత్వ నమోదుకు ప్రజల నుండి అపూర్వ స్పందన వస్తుందని ఆ పార్టీ రాష్ట్ర నాయకులు, కొల్చారం మండల సభ్యత్వ నమోదు ఇన్‌ఛార్జి వల్దాస్ మల్లేష్ గౌడ్ అన్నారు. బుధవారం కొల్చారంమండలం రంగంపేటలో బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వాల్దాస్ మల్లేష్ గౌడ్ సభ్యత్వ నమోదు చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు భక్తి మార్గంలో పయనించాలి

**ఝరాసంగం, అక్టోబరు 9, ప్రభాతవార్త:** ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన, భక్తి మార్గంలో పయనించాలని చిలేపల్లి-కుప్పానగర్ మల్లన్న గట్టు ఆశ్రమ పీఠాధిపతి డాక్టర్ బసవలింగ అవధూతగిరి మహారాజ్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని కుప్పానగర్‌లోని శ్రీభవాని మాత ఆలయంలో కొనసాగుతున్న శరన్నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజలకు హాజరైన బసవలింగ అవధూతగిరి మహారాజ్‌కు నిర్వాహకులు శాలువాతో సత్కరించి అశీస్సులు అందుకున్నారు.

తెలంగాణలో కాంగ్రెస్ వచ్చాకే నిరుద్యో యువతకు ఉపాధి....

## రేవంత్‌రెడ్డి హయాంలో అన్ని వర్గాలు అభివృద్ధి

### కాంగ్రెస్ పార్టీ నాయకుడు, వైశ్య సంఘం నేత ఎనిశెట్టి అశోక్‌గుప్తా

**రామాయంపేట, అక్టోబరు 9, ప్రభాతవార్త :** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి పదవి బాధ్యతలు చేపట్టిన నాటి నుండి అన్ని వర్గాల ప్రజల అభివృద్ధికి పాటుపడుతుందని కాంగ్రెస్ పార్టీ నాయకుడు, వైశ్య సంఘం నేత ఎనిశెట్టి అశోక్‌గుప్తా తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ ప్రజా పాలనలో యువత కలలు నెరవేరుతున్నాయని చెప్పారు. గతంలో 10 ఏళ్లపాటు రాష్ట్రంలో అధికారంలో ఉన్న టీఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణకు వరగపెట్టిందంటూ ఏమి లేదని ఆయన దుయ్యబట్టారు. అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ హయంలో ఏ ఒక్క నిరుపేద యువతకు ఉద్యోగాలు ఇచ్చిన పాపాన పోలేదన్నారు. నిరుద్యోగుల కడుపు మంట ఆనాటి ప్రభుత్వానికి తగలటంతనే అన్ని వర్గాల ప్రజలు మార్పును కోరుకున్నారని, అందులో భాగంగానే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎన్నికలకు ముందు ఇచ్చిన హామిలన్నింటిని దశల వారిగా అమలు చేస్తున్నారని తెలిపారు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో కొలువుల పండుగ నడుస్తుందన్నారు. అర్హత కలిగిన నిరుద్యోగులు అందరికీ ప్రభుత్వం న్యాయం చేస్తుందన్నారు. బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వం ధ్యేయమన్నారు.

## లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

**మర్కుక్, అక్టోబరు 9 (ప్రభాతవార్త):** మండలకేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో బుధవారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ చెక్కులను పంపిణీ చేసినట్లు తహసీల్దార్ ఆరీఫా తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండల వ్యాప్తంగా 44 చెక్కులు మంజూరు కాగా ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటుచేసి ఆయా గ్రామాల లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## మంత్రాల పేరుతో దాడులు చేస్తే కఠిన చర్యలు తప్పవు : ఎస్ఐ

**రామాయంపేట, అక్టోబరు 9, ప్రభాతవార్త :** మంత్రాలు, మూఢనమ్మకాల పేరుతో దాడులు చేయడం, కుల బహిష్కరణలు చేయడం చట్ట ప్రకారం నేరమని రామాయంపేట తహసిల్దార్ రజనీకుమారి, ఎస్ఐ బాలరాజు తెలిపారు. రామాయంపేట మండలం ప్రగతి ధర్మారం గ్రామంలో బుధవారం ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కుల బహిష్కరణ చేశారంటూ ఒక కుటుంబం జిల్లా కలెక్టర్కు ప్రజావాణి కార్యక్రమంలో ఫిర్యాదు చేయగా కలెక్టర్, ఎస్పీ ఆదేశాల మేరకు గ్రామంలో గ్రామ సభ ఏర్పాటు చేసి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మూఢనమ్మకాలు అనేటివి అపోహని, వాటిని ఎవరు నమ్మవద్దని సూచించారు. అనారోగ్యానికి గురైతే ఆసుపత్రిలో వైద్యం చేసుకోవాలి తప్ప మంత్రాలను నమ్మవద్దని సూచించారు. మంత్రాల పేరుతో ఎవరిపైన దాడులు చేసిన, బహిష్కరణలు చేసిన చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ చెక్కుల పంపిణీ

**కొండపాక, అక్టోబరు 9, ప్రభాతవార్త :** కళ్యాణలక్ష్మి, షాదీముభారక్ చెక్కులను బుధవారం తహసీల్దార్ దిలీప్‌నాయక్ తహసీల్దార్ అందించారు. ఉమ్మడి కొండపాక మండల పరిధిలోని అర్హులైన వారు గతంలో కళ్యాణక్ష్మి, షాదిముభారక్ ఆర్థిక సహాయం కోసం దరఖాస్తులు చేసుకున్నారు. గత ప్రభుత్వం వీటి కోసం నిధులు కేటాయించినప్పటికిని ఎన్నికల కోడ్‌తోపాటు వివిధ కారణాలతో లబ్ధిదారులకు చెక్కులు అందించడంలో అలస్యం జరిగింది. బిఅర్ఎస్ నాయకులు, లబ్ధిదారులు వత్తిడితో సిద్దంగా ఉన్న కళ్యాణ లక్ష్మి, షాదిముబార్ చెక్కులను ఈ రోజు పంపిణీ చేశారు. 106 మంది లబ్ధిదారులకు మంజూరు కాగా 96 మందికి అందించారు. మిగిలిపోయిన వారికి 10 మందికి త్వరలోనే అందిస్తామని అయన తెలిపారు.

# సంస్కృతి సాంప్రదాయాల పరిరక్షణకు ఆర్ఎస్ఎస్ కృషి

### ఆర్ఎస్ఎస్ మెదక్ విభాగ్ కార్యవాహ బోల నాగభూషణం.. ఆర్ఎస్ఎస్ స్థాపించి 100 సంవత్సరాలు

**పెద్దశంకరంపేట, అక్టోబరు 9 ప్రభాతవార్త:** భారతీయ సంస్కృతి సాంప్రదాయాలను పరిరక్షించడానికి రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ నిరంతరం కృషి చేస్తుందని ఆర్ఎస్ఎస్ మెదక్ విభాగ్ కార్యవాహ బోల నాగభూషణం అన్నారు. బుధవారం పెద్దశంకరంపేటలో ఆర్ఎస్ఎస్ స్థాపించి 100 సంవత్సరాలైన సందర్బంగా స్వయం సేవకులు పురవీధుల గుండా పద సంచలనం (కవాతు) నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో నాగభూషణం మాట్లాడుతూ భారతదేశం ధర్మం, సంస్కృతి సాంప్రదాయాలను, దేశ సమైక్యతను కాపాడటానికి ఆర్ఎస్ఎస్ 1925 విజయదశమి రోజున డాక్టర్ కేశవరావ్ బలిరామ్ పంత్ హెడ్గే స్థాపించారని అన్నారు. భారతదేశం ప్రపంచానికి విశ్వగురువు లాంటిదన్నారు. దేశం కోసం, ధర్మం కోసం ఏమీ ఆశించకుండా సేవ కార్యక్రమాలు స్వయం సేవకులు చేస్తారని అన్నారు. ఆర్ఎస్ఎస్ శాఖలో వ్యక్తి నిర్మాణం, క్రమశిక్షణ నేర్పడం జరుగుతుందని చెప్పారు. దేశం అంతా అక్కటే అనే భావన కలిగి ఉండాలని, అదేవిధంగా పర్యావరణ పరిరక్షణ కోసం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా పర్యావరణ ప్రముఖ్ రవి వర్మ, జిల్లా భౌతిక ప్రముఖ్ తోట రవీందర్, బీజేపీ మండల అధ్యక్షులు కోణం విఠల్, బండల శ్రావణ్, ఆర్ఎస్ఎస్ ఖండ కార్యవాహ జైహింద్ రెడ్డి, సీతరామారావు దేశ్‌పాండే, గాండ్ల సర్వేశ్వర, మల్గొండ మధు, సతీష్ గౌడ్, విశ్వేశ్వర్ గౌడ్, క్రాంతి లాల్, స్వయం సేవకులు పాల్గొన్నారు.



పద సంచలనం నిర్వహిస్తున్న స్వయం సేవకులు



దుర్గమ్మ సన్నిధిలో పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే దంపతులు

## సరస్వతి మాతగా దుర్గామాత దర్శనం

### -అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే దంపతులు

**పాపన్నపేట, అక్టోబరు 9, ప్రభాతవార్త:** ఏడుపాలయ వనదుర్గా భవాని మాత సన్నిధిలో కొనసాగుతున్న దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో బుధవారం ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు దంపతులు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ఉత్సవాల్లో భాగంగా 7వ రోజైన బుధవారం సప్తమిని పురస్కరించుకుని అమ్మవారిని (గోకుల్ షెడ్, రాజగోపురంలో) తెలుపు రంగు పట్టు వస్త్రంతో అక్షర స్వరూపిణి సరస్వతి మాతగా అర్చకులు శంకరశర్మ, పార్థివ శర్మ అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉత్సవాలకు చేరుకున్న ఎమ్మెల్యే దంపతులను అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. గోకుల్ షెడ్‌లో కొలువున్న అమ్మవారికి ఎమ్మెల్యే దంపతులు పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గోవింద్‌నాయక్, నాయకులు ప్రభాకర్‌రెడ్డి, ప్రశాంత్‌రెడ్డి, శెట్టి శ్రీకాంతఅప్ప, మందుగుల గంగాధర్, అశోక్‌గుప్తా, కౌన్సిలర్ సాయి, మాజీ కో-ఆప్షన్ సభ్యులు గౌస్, నిట్టలక్షప్ప, ఆకుల శ్రీనివాస్, భరత్ గౌడ్, శ్రీకాంత్‌రెడ్డి, బాగారెడ్డి, సతీష్, మహేష్ గుప్తా, నాని, నగేష్, నరేందర్‌గౌడ్, కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

**చిన్నశంకరంపేటలో...**

**చిన్నశంకరంపేట, అక్టోబరు 9, ప్రభాతవార్త:** దేవి శరన్నవరాత్రుల్లో భాగంగా బుధవారం దుర్గాదేవి అమ్మవారు సరస్వతిదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులను చెల్లించుకున్నారు. అంబాజీపేట, శాలిపేట, చిన్నశంకరంపేటలో దేవి దీక్ష తీసుకున్న భక్తులు పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు.

**శ్రీకేతకి సంగమేశ్వర ఆలయంలో...**

**ఝరాసంగం, అక్టోబరు 9, ప్రభాతవార్త:** దసరా ఉత్సవాలను పురస్కరించుకుని ఝరాసంగంలోని శ్రీకేతకి సంగమేశ్వరస్వామి ఆలయంలో బుధవారం అమ్మవారిని శ్రీమహా సరస్వతి దేవి(జ్ఞానశక్తి)గా అలంకరించి పూజలు నిర్వహించారు. గణపతి పూజ, అన్నపూజ, లలితా సహస్ర హోమం, పూర్ణాహుతి పూజా కార్యక్రమాలను భక్తి శ్రద్దలతో నిర్వహించారు. ఆలయానికి చేరుకున్న భక్తులకు తీర్థ ప్రసాదాలు అందచేశారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పట్లోళ్ల అశ్విన్ పాటిల్, రికార్డు అసిస్టెంట్ రమేష్, ఆలయ అర్చకులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## మహిళల పట్ల ప్రభుత్వానికి చిన్నచూపు

### -బిజెపి నేత అరుణ్‌రాజ్ శేరికర్

**సిర్గాపూర్, అక్టోబరు 9, ప్రభాతవార్త:** బతుకమ్మ పండగను పురస్కరించుకుని చీరను కొనుగోలు చేసుకునేందుకు ప్రతి మహిళకు రూ. 500 కానుకగా ఇస్తానని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం మాట తప్పిందని, ప్రభుత్వం మహిళల పట్ల చిన్నచూపు చూడటం తగదని భారతీయ జనతా పార్టీ నాయకులు అరుణ్‌రాజ్ శేరికర్ అన్నారు. బిఆర్ఎస్ హయాంలో మహిళలకు బతుకమ్మ చీరలు పంపిణి చేయగా కాంగ్రెస్ ప్రభుత్వం చీరలకు బదులు రూ. 500 కానుకగా అందచేస్తామని హామీఇచ్చి మాట తప్పారని విచారం వ్యక్తం చేశారు.

## బేషరతుగా రూ. 2 లక్షల రుణాలను మాఫీ చేయాలి

### -బిఆర్ఎస్ మండల అధ్యక్షులు నర్సింలు

**అల్లాదుర్గం, అక్టోబరు 9, ప్రభాతవార్త:** ఎలాంటి షరతులు, నిబంధనలు లేకుండా రైతులకు రూ.2 లక్షల పంట రుణాలను మాఫీచేయాలని బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పల్లెగడ్డ నర్సింలు డిమాండ్ చేశారు. రెండు లక్షల లోపు ఉన్న వారికే ఇంకా పూర్తి స్థాయిలో రునాలను ప్రభుత్వం మాఫీ చేయలేదని గుర్తు చేశారు. రెండు లక్షల రూపాయల రుణాలు ఉన్న వారికి ఇంకెప్పుడు మాఫీ చేస్తారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కుటుంబంలో ఎంత మందికి రుణాలు ఉన్నా అందరికి మాఫీ చేయాలని సూచించారు. కౌలు రైతులకు పట్టించుకుంటామని హామి చేసి అధికారంలోకి రాగానే చేసిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలం అయిందని మండిపడ్డారు. కౌలు రైతులకు వెంటనే సహాయం అందచేయాలని సూచించారు.

## ఘనంగా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు

**వెల్దుర్తి, అక్టోబరు 9 ప్రభాతవార్త:** మండల కేంద్రంతో పాటు మానెపల్లి, కుకునూర్, ఎం.జలాల్‌పూర్, మాసాయిపేట గ్రామాల్లో ప్రతిష్టించిన దుర్గా మాత అమ్మవార్లకు ప్రజలు ప్రూజలు నిర్వహిస్తున్నారు. ప్రతి రోజు సాయంత్రం, ఉదయం వేళల్లో అమ్మవార్లకు ప్రత్యేక అలంకరణలో ప్రత్యేక పూజలు చేస్తున్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కులను తీర్చుకుంటున్నారు.

## అన్నారంలో బస్టాండ్ ప్రారంభం

**గుమ్మడిదల, అక్టోబరు 9 ప్రభాతవార్త:** మండలంలోని అన్నారం గ్రామ శివారులో హెటిరో గ్రూప్ ఆఫ్ కంపెనీస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నూతన బస్‌స్టాండ్ షెడ్‌ను అనోరా ఫార్మా డైరెక్టర్ భాస్కర్‌రెడ్డి బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా స్థానిక నాయకులు పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రయాణికుల సౌకర్యార్థం బస్‌స్టాండ్ షెడ్‌ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అన్నారం గ్రామంలో తమ కంపెనీ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు చేశామని, అందులో భాగంగానే ఈ కార్యక్రమం చేయడం జరిగిందని తెలిపారు. గ్రామంలో ఎలాంటి అవసరం ఉన్న ప్రజల సౌకర్యార్థం ఏర్పాటు చేయడం కోసం ఎల్లవేళలా ముందుటామని, స్థానిక నాయకుల చేత తమ దృష్టికి తీసుకువస్తే యాజమాన్యంకు తెలిపి సమస్య పరిష్కారం చేయడం కోసం మా పరిశ్రమ ఎప్పుడూ అందుబాటులో ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అనోరా ఫార్మా డైరెక్టర్ బీవీ రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, నాయకులు ప్రతాప్ రెడ్డి, మురళి, జయశంకర్‌గౌడ్, మద్ది వీరారెడ్డి, తుపాకిల రాజు, గ్రామ కార్యదర్శి సంగీత, ఉద్యోగస్తులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## దుర్గమ్మ తల్లి అందరినీ చల్లగా చూడు

**వెల్దుర్తి, అక్టోబరు 9 ప్రభాతవార్త:** అమ్మ దుర్గమ్మ తల్లి అందరిని చల్లగా చూడు.. పాడిపంటలు సమృద్ధిగా పండి ప్రజలంతా ఆయురారోగ్యాలతో, అష్టఐశ్వర్యాలతో తలతూగాలని ఎంఎస్ఆర్ ఫౌండర్ మన్నె సాయి చరణ్ అన్నారు. బుధవారం కొల్చారం మండలం రంగంపేట గ్రామంలో శరన్నవ రాత్రి ఉత్సవాల్లో సాయిచరణ్ పాల్గొన్నారు. దుర్గమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పల్లకి సేవ, దీపారాధన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సాయిచరణ్ మాట్లాడుతూ దుర్గమ్మ తల్లి కృపకటాక్షాలతో ప్రజలందరినీ చల్లగా చూడాలని, పాడిపంటలు సమృద్ధిగా పండి ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, అష్టఐశ్వర్యాలతో తలతూగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్ఆర్ యువజన సభ్యులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## మంజీరాలో దూకి యువకుడి ఆత్మహత్య

**మనూర్, అక్టోబరు 9, ప్రభాతవార్త:** మంజీరా నదిలో యువకుడు దూకి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల పరిధిలోని రాయిపల్లి గ్రామ శివారులో బుధవారం జరిగింది. పోలీసుల కథనం ప్రకారం...రాయిపల్లి గ్రామానికి చెందిన మున్నూర్ రమేష్(26) గ్రామ శివారులోని మంజీరాలో దూకి ఆత్మహత్య చేసుకున్నాడన్నారు. మృతుడి తండ్రి నర్సింలు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు పేర్కొన్నారు.

## పేకాల ఆడుతున్న 12 మందిపై కేసులు

**నాగల్‌గిద్ద, అక్టోబరు 9, ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఔదత్‌పూర్‌లో పేకాట ఆడుతున్న 12 మందిని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ బి సాయిలు తెలిపారు. ఎస్ఐ కథనం ప్రకారం... గ్రామంలో జూదం ఆడుతున్నట్లు విశ్వసనీయంగా తెలుసుకుని దాడులు నిర్వహించి జూదరులు అదుపులోకి తీసుకున్నామన్నారు. మండలంలో పేకాట, మట్కా ఆడితే తమకు సమాచారం అందించాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. కార్యక్రమంలో పోలీసులు వీరప్ప, శ్రీనివాస్ ఉన్నారు.

ఫోటో8: సంఘటన స్థలంలో క్షతగాత్రుడు నిఖిల్

## కారు, ద్విచక్రవాహనం ఢీ.. ప్రమాదంలో బైక్ దగ్ధం

**కొల్చారం, అక్టోబరు 9 ప్రభాతవార్త:** మండల పరిధిలోని రాంపూర్ గ్రామ శివారులో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. కారు, ద్విచక్ర వాహనం ఢీ కొన్నాయి. ఈ ఘటనలో ద్విచక్రవాహనం అగ్నికి ఆహుతి అయింది. బైక్‌పై ప్రయాణిస్తున్న జోగిపేట పట్టణానికి చెందిన నిఖిల్‌కు తీవ్ర గాయాలయ్యాయి. నిఖిల్ మెదక్ డీపీఆర్వో కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్నారు. నిఖిల్‌ను చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు.